ఆంధ్రజ్యోతి
20
www.andhrajyothy.com
నిర్మల్
శనివారం 12 ఆగస్టు 2017





స్వాహాపర్వం

9

- బాసర ఆలయంలో భక్తుల కానుకలు పక్కదారి
- నామమాత్రంగా హుండీలు
- ఆలయ ఆదాయానికి యేటా రూ.కోట్లల్లో గండి



భక్తిశ్రద్ధలతో..

వరలక్ష్మీ వ్రతాలు

శ్రావణ మాసం రెండో శుక్రవారం సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో జిల్లా అంతటా వరలక్ష్మీ వ్రతాలు జరుపుకున్నారు

లోపలి పేజీల్లో..





8

పథకాలున్నా ఫలమేదీ?

- భవన నిర్మాణ, బీడీ కార్మికులకు అనేక పథకాలు
- ప్రసూతి సహాయం
- అనారోగ్యంలో,అంగవైకల్యంలో సహాయం
- 62వేల బీడీ కార్మికులు
- 13వేల మంది భవన కార్మికులు
- కార్మికులకు అందని ఫలాలు
- అవగాహన కల్పిస్తున్న అధికారులు

కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని ప్రకటిస్తున్నప్పటికీ వారికి ఆయా పథకాలపై ప్రచారం జరగకపోవడంతో అవగాహన లోపిస్తోంది. తద్వారా ప్రభుత్వ పథకాలు అర్హత ఉన్నప్పటికీ కార్మికులకు అవి అందని ద్రాక్షలానే మిగిలిపోతున్నాయి. నిర్మల్ జిల్లాలో ముథోల్, ఖానాపూర్ నియోజకవర్గంలోని పలు మండలాలతో పాటు పని చేసే కార్మికులు కార్మిక శాఖ కార్యాలయంలో నమోదు కాగా..వారికి పథకాలపై మాత్రం అవగాహన కొరవడింది.

భైంసా ఆస్పత్రిలో శిశువు మృతి

- సిబ్బంది నిర్లక్ష్యమని కుటుంబీకుల ఆందోళన
- పోలీసు కేసు నమోదు
- వైద్యుల సామూహిక సెలవు







1.శిశువు మృతదేహం 2.ఆసుపత్రి ముందు ఆందోళన 3.రిపోర్టులను చూపుతున్న గ్రామస్తులు

వివరాలు 3, 6 పేజీల్లో..

ఎండుతున్న పంటలు

5



వర్షాలు లేక ఎండుతున్న మొక్కజొన్న పంట

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- జేసీ శివలింగయ్య

9



ఇంటర్వ్యూ
I.N.T.E.R.V.I.E.W

ప్రైవేట్ పాఠశాలల్లో
డీసీఈబీ ప్రశ్నపత్రాలనే వినియోగించాలి

- భీంరావ్, ఉమ్మడి పరీక్షల సంస్థ కార్యదర్శి, మంచిర్యాల జిల్లా



శ్రీరాంపూర్ : ఉమ్మడి జిల్లా నుంచి పాలన సౌలభ్యం కోసం డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు (డీసీఈబీ)ను విభజించి మంచిర్యాల జిల్లాలో ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని జిల్లా కార్యదర్శి కొండు భీంరావ్ పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో పాఠశాలలకు పరీక్షలు ఎలా నిర్వహిస్తారు?

అధికారి : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ప్రతి విద్యా సంవత్సరంలో రెండుమార్లు నిర్వహించే సంగ్రహణాత్మక పరీక్షలు (ఎస్ఏ1,ఎస్ఏ2) నిర్వహిస్తాం. పరీక్షల నిర్వహణకు ప్రశ్న పత్రాలు సిద్ధం చేయడానికి కమిటీ ఏర్పాటు చేశాం. ఈ పత్రాలను ఎస్సీఈఆర్టీ విద్యాశాఖ డైరెక్టర్ల ఆమోదానికి పంపించాం. ఎస్సీఈఆర్టీ ఆమోదం పొందగానే ప్రశ్నపత్రాలు ముద్రించి సకాలంలో సంబంధిత కేంద్రాలకు చేరవేస్తాం.

ఆంధ్రజ్యోతి : ఏయే తరగతులకు ప్రశ్నపత్రాలు తయారు చేస్తారు?

అధికారి : ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల్లోని 6నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఎస్ఏ1, ఎస్ఏ2 ప్రశ్నపత్రాలు తయారు చేస్తాం. 1-5వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే ప్రశ్నపత్రాలు అందజేస్తాం.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో ఎన్ని పాఠశాలలకు ప్రశ్నపత్రాలు అందజేస్తారు?

అధికారి : జిల్లాలోని 506 ప్రాథమిక, 96 ప్రాథమికోన్నత, 108 ఉన్నత పాఠశాలలకు, 237 ప్రైవేట్ పాఠశాలలకు ప్రశ్నపత్రాలు పంపిణీ చేస్తాం. ఇందులో ప్రభుత్వ పాఠశాలల్లో 53,561మంది, ప్రైవేట్ పాఠశాలల్లో 51వేల మంది విద్యార్థులు చదువుతున్నారు.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో ఎన్ని ప్రశ్నపత్రాల పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశారు?

అధికారి : జిల్లాలో ఆరు డీసీఈబీ ప్రశ్నపత్రాల పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశాం. మంచిర్యాలలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, లక్సెట్టిపేటలోని బాలికోన్నత పాఠశాల, చెన్నూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బెల్లంపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మందమర్రిలోని జడ్పీ హైస్కూల్, తాండూరులోని జడ్పీ హైస్కూల్‌లో పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశాం.

ఆంధ్రజ్యోతి : పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

అధికారి : ప్రభుత్వం డీసీఈబీ ద్వారా అందించే ప్రశ్నపత్రాలను ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో ఖచ్చితంగా అమలు చేసే విధంగా చూస్తాం. ప్రైవేట్ పాఠశాలలు సొంత ప్రశ్నపత్రాలు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. మానిటరింగ్ బృందాలతో పాఠశాలలను తనిఖీ చేస్తూ ప్రభుత్వ ప్రశ్నపత్రాలు వినియోగించుకునేలా చేస్తాం.

ఆంధ్రజ్యోతి : డీసీఈబీ పరీక్ష ఫీజులు ఎలా చెల్లించాలి?

అధికారి : జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు 6,7,8తరగతులకు ఒక్కో విద్యార్థికి 60 రూపాయలు, 9,10 తరగతుల విద్యార్థులు రూ.80 చెల్లించాలి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 6,7,8 తరగతులకు పరీక్ష ఫీజు చెల్లించనవసరం లేదు. 9,10 తరగుతల విద్యార్థులు రూ.60 చెల్లించాలి. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సెక్రెటరీ డీసీఈబీ మంచిర్యాల పేరుపై మెయిన్ బ్రాంచి ఎస్బీఐలో ఖాతా నెంబర్ 62505312314730 అకౌంట్‌లో పరీక్ష ఫీజులను జమ చేయాలి.



కొరవడుతున్న పఠనాసక్తి

● పుస్తక పఠనంతో ఎన్నో ప్రయోజనాలు ● నేడు గ్రంథాలయ దినోత్సవం

నెన్నెల : పుస్తకం హస్తభూషణం. వ్యక్తి వికాసానికి దర్పణం. అంతకుమించి మంచి స్నేహితుడు. అందుకేనోమో చిరిగిన చొక్కానైనా తొడుక్కో ఒక మంచి పుస్తకాన్ని కొనుక్కో అన్నారు పెద్దలు. ప్రస్తుత పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. పుస్తక పఠనం రానురాను సన్నగిల్లుతోంది. తరగతి పుస్తకాలను చదివే ఓపిక విద్యార్థులకు లేదని స్పష్టం అవుతోంది. పుస్తకాలను తప్పుల్లేకుండా చదివే విద్యార్థుల సంఖ్య రాను రాను తగ్గిపోతోంది. రెండో తరగతి పుస్తకాన్ని ఐదో తరగతి విద్యార్థులు తప్పుల్లేకుండా చదవలేకపోతున్నారు. అందుకు పిల్లల్లో పుస్తక పఠనా ప్రమాణాలు తగ్గిపోవడమే కారణమని నిపుణులంటున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని ఈ విధమైన పరిస్థితి ఆందోళన కలించేదిగా ఉందని పేర్కొంటున్నారు. ఒక్క విద్యార్థుల్లోనే కాదు సాధారణంగా చదుకున్నవారిలో, యవతలో పుస్తక ప్రేమికుల సంఖ్య తక్కువగానే ఉంది. ఫలితంగా పాఠకులు లేక గ్రంథాలయాలు వెలవెలపోతున్నాయి. శనివారం గ్రంథాలయ దినోత్సవం సంద్భంగా ప్రత్యేక కథనం.

● నేపథ్యం...

గ్రంథాలయ శాస్త్రానికి అర్థాన్ని కల్పించి, దాన్ని ఉన్నత స్థానానికి తీసుకెళ్లిన మహనీయుడు తమిళనాడుకు చెందిన డాక్టర్ షీమాలీ రంగనాథన్. ఆయన్ను గ్రంథాలయ పితామహుడిగా కొనియాడతారు. కోలాన్ క్లాసిఫికేషన్ అనే పద్ధతితో పాటు గ్రంథాలయాలపై 60 పుస్తకాలు వేల సంఖ్యలో వ్యాసాలు రాశారు. రంగనాథన్ జన్మదినమైన ఆగస్టు 12ను జాతీయ గ్రంథాలయ దినోత్సవంగా జరుపుకుంటారు.

● కారణాలు అనేకం...

చదవడంపై ఆసక్తి తగ్గడానికి అనేక కారణాలు ఉన్నాయి. గతంలో ప్రాథమిక స్థాయిలో అక్షరాలు, గుణింతాలు, పదాలు, వాక్యాలు పాఠాలు వల్లించేవారు ప్రస్తుతం కృత్యాధార బోధన చేపడుతున్నారు. అందుకు రూపొందిస్తున్న పాఠ్యప్రణాళికలు భిన్నంగా ఉంటున్నాయి. ముందుగా కథల రూపంలో పాఠాలు తరువాత వాక్యాలు, పదాలు, అక్షరాలు గుర్తుపట్టడం విద్యార్థులు చేయాల్సి వస్తోంది. దీంతో సంయుక్తాక్షరాలు, ద్విత్వాక్షరాలు సక్రమంగా పలకలేని పరిస్థితి ఒకటైతే గ్రేడ్ల సాధన కోసమే పాఠాల బోధన ఉంటోంది. యువత విషయానికి వస్తే టీవీలు, సెల్ ఫోన్లలో మునిగితేలుతున్నారు. ఫేస్‌బుక్, వాట్సాప్ తదితరాల వినియోగంతో పుస్తక పఠనం తగ్గిందని నిపుణులంటున్నారు.

● ప్రయోజనాలు ఇవి..

పుస్తక పఠనంతో ఏకాగ్రత అలవడుతుంది, మెదడు ఉత్తేజితం అవుతుంది. భాషాపరిజ్ఞానం, భావవ్యక్తీకరణ, వాక్చాతుర్యం పెరుగుతాయి. తార్కిక ఆలోచనా సరళితో పాటు క్రమశిక్షణ అలవడుతుంది. జీవన శైలిలో మంచి మార్పునకు అవకాశం ఏర్పడతుంది. మంచి ఆలోచనలు పెరిగి నీతివంతమైన జీవన విధానంతో పాటు చెడు అలవాట్లకు లోనుకారు.

● ఇలా చేయాలి

పుస్తక పఠనం అలవడేందుకు పాఠశాలల్లో బహిరంగంగా చదివే పోటీలు నిర్వహించాలి. ఉచ్ఛారణ పద్ధతులు తెలియజేయాలి. తెలుగు, ఆంగ్లం, సామాజిక శాస్త్రాలు ఏవైప్పటికీ ముందుగా పాఠాలు చక్కగా వల్లించే ప్రక్రియ విద్యార్థికి అలవడేలా చేయాలి. ప్రభుత్వం గ్రామీణ గ్రంథాలయాల ఏర్పాటుకు చొరవ తీసుకోవాలి. ఇందుకు నిధులు కేటాయించి, చరిత్ర, సాహిత్యం, ప్రతిభావంతుల జీవిత విశేషాలు, విజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంచాలి. తల్లిదండ్రులు పిల్లలకు కేవలం మార్కుల కోసమే కాకుండా చిన్నతనం నుంచే పుస్తక పఠనంపై అవగాహన కల్పించి ప్రోత్సహించాలి. పుస్తక పఠనంలో ఉండే ఆనందాన్ని ఆస్వాదించడం నేర్పితే మంచి ఫలితాలు ఉంటాయి.

● జిల్లాలోని గ్రంథాలయాల వివరాలు

మంచిర్యాలలో జిల్లా గ్రంథాలయంతో పాటు జిల్లాలోని 18 మండలాల్లో 14 శాఖా గ్రంథాలయాలున్నాయి. వాటిలో మొత్తంగా 1,19,825 పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. మంచిర్యాల, చెన్నూరు, మందమర్రి, కాసీపేట, తాండూరులలో లైబ్రరీలకు సొంత భవనాలున్నాయి. మిగతా చోట్ల స్థానిక సంస్థలు సమకూర్చిన ఇళ్లల్లో గ్రంథాలయాలు కొనసాగుతున్నాయి. మంచిర్యాల గ్రంథాలయంలో 23,360, బెల్లంపల్లిలో 15,500లు, చెన్నూరులో 17,723 పుస్తకాలు ఉన్నాయి. అన్ని వర్గాల వారికి ఉపయోగపడే విద్య, కాంపిటేటివ్, హెల్త్, జనరల్ నాలెడ్జ్, నవలలు, కథలు, చరిత్ర, సాహిత్యం, పౌరాణికం, రామాయణం, మహాభారతం, తత్వశాస్త్రం, సాంఘిక, సామాన్య, గణితశాస్త్ర పుస్తకాలు, జీవిత చరిత్రలు, వివిధ అకాడమిక్ పుస్తకాలు, తెలుగు, హిందీ, ఇంగ్లీషు భాషల్లో పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి.

పాఠశాలలే పునాదిగా మారాలి

- విజయలక్ష్మి, సెర్ప్ ఏపీఎం



పిల్లల్లో పుస్తక పఠనం పట్ల ఆసక్తి కలిగించే దిశగా ఇంట్లో, పాఠశాలల్లో పరిస్థితులు లేవు. ప్రస్తుతం తక్కువ సమయంలో పరీక్షలకు సన్నద్ధమవడం యువతకు అలవాటుగా మారింది. దీంతో పుస్తకాలపై పట్టు లేకుండాపోతోంది. పూరిస్థాయి పరిజ్ఞానం పొందలేకపోతన్నారు. ముఖ్యంగా ఈ అలవాటు బాల్యం నుంచి అలవడాలి. అందుకు పాఠశాలలు పునాదిగా మారాలి.

విద్యార్థులు సెల్‌ఫోన్ వాడకం తగ్గించాలి

- బాబ్జీ రాజమల్లు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు, నెన్నెల



విద్యార్థులు సెల్‌ఫోన్ వాడకం తగ్గించాలి. ఖాళీ సమయాల్లో పుస్తకపఠనం అలవరుచుకోవాలి. పుస్తక పఠనంతో సానుకూల ఫలితాలు సాధ్యపడతాయి. ప్రశ్నలు జవాబుల కోసం చదవడం వేరు. పుస్తకాన్ని చదవడం వేరుగా భావించాలి. పాఠ్యపుస్తకాలు క్షుణ్ణంగా చదివిన వారే ఎక్కువ మార్కులు సాధించగలరు. భాషపై పట్టు వస్తుంది.

అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి

- విశ్వనాథం, లైబ్రేరియన్ మంచిర్యాల



మంచిర్యాల జిల్లా గ్రంథాలయంలో వీఆర్వో నుంచి సివిల్స్ ప్రిపరేషన్‌కు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. లైబ్రరీ అభివృద్ధిపై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. రూ. 5 లక్షలతో విద్య, ఉద్యోగాల పోటీ పరీక్షలకు కావాల్సిన బుక్స్ కొనుగోలు చేశాం. పాఠకుల సౌకర్యార్థం ఏసీలు ఏర్పాటు చేశాం. వంద రూపాయలతో సభ్యత్వం పొందితే పుస్తకాలు అందజేస్తాం.

ఆధ్యాత్మికం

మంత్రస్మరణ... వైశిష్ట్యం...

దండేపల్లి : మనవత్ త్రాయతే మంత్రః అంటుంది శాస్త్రం. మననం చేసే కొలదీ రక్షించేది మంత్రం. మనస్సును రక్షిస్తుంది కనుక మంత్రమేనని కొందరంటారు. మంత్రాన్ని ఉచ్ఛరించేటప్పుడు స్వర పేటిక, నరాలు నిర్ణీత పద్ధతిలో పని చేస్తాయి. ఒక శబ్దాన్ని పలకాలంటే 72 స్నాయువులు పని చేస్తాయట. ఏయే రీతిలో స్నాయువులు పని చేస్తే ఆయా శబ్దాల నరాలు ఉత్తేజితాలవుతాయి. మంత్రోచ్ఛరణతో జనించే శబ్ద తరంగాలు చెవిపైనా, దాని ద్వారా ఇతర నరాలపై ప్రభావం చూపుతాయి. మంత్రనాదం వల్ల ఆనందం కూడా కలుగుతుంది. దేహంలో ఒకరకమైన విద్యుత్ ఉత్పాదన జరుగుతుంది. శరీరం చైతన్యవంతమవుతుంది... పవిత్రమవుతుంది. మంత్రస్మరణ వల్ల వాక్ శక్తి కూడా పెరుగుతుంది. అద్భుత మంత్ర సాహిత్యం మనకు వేదాల్లో దర్శనమిస్తుంది.

● మంత్రాల్లోని ప్రతి అక్షరం దేవతాశక్తికి బీజమే...

- గోవర్ధన రఘుస్వామి, గూడెం దేవాలయ ప్రధాన అర్చకులు



మంత్రాల్లోని ప్రతి అక్షరం దేవతాశక్తికి బీజమే. అందుకే వాటిని బీజాక్షరాలుగా వ్యవహరిస్తాం. అర్థాలేవైనా వాటిని పద్ధతి ప్రకారం పలికేతే ఆయా కోరికలు నెరవేరుతాయి. మంత్రస్మరణతో మనస్సు, బుద్ధి, చిత్తం, హృదయం, శరీరం, పరిశుద్ధమవుతాయి. మంత్రాలకు అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ విశిష్టత ఉంది.

Employee Voice

ఉద్యోగి వాయిస్

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

- శాంతకుమారి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి



శ్రీరాంపూర్ : ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించే వరకు ఐక్య పోరాటాలు కొనసాగిస్తాం. ఈ నెల చివరి వరకు ధర్నాలు, రాస్తారోకోలు చేస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం. సెప్టెంబర్ 1న పెన్షనర్ల విద్రోహ పూరిత దినాన్ని పాటిస్తూ ఆందోళనలను ఉధృతం చేస్తాం. ప్రభుత్వం స్పందించకుంటే అక్టోబర్‌లో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. రాష్ట్రంలో సీపీఎస్ రద్దు కావాలని కోరుకునే ప్రతి ఒక్కరూ ఐక్య ఉద్యమంలో పాలుపంచుకోవాలి. ప్రపంచ బ్యాంకు షరతులకు తలొగ్గి సీపీఎస్ విధానం అమలుకు ప్రభుత్వం సిద్ధపడింది. గ్రాట్యూటీతో పాటు పెన్షన్ మంజూరు చేస్తూ ఇప్పటివరకు సీపీఎస్ ఖాతాలో నిల్వ ఉన్న మొత్తాన్ని ప్రభుత్వానికి సరెండర్ చేయాలని షరతు విధించారు. పెన్షన్ పొందడం ఉద్యోగి హక్కు. ప్రభుత్వం ఉద్యోగులకు మేలు చేసే పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలి.

భైంసా ఏరియా ఆసుపత్రిలో శిశువు మృతి

- వైద్యుల నిర్లక్ష్యంతోనే మృతి చెందిందని బంధువుల ఆరోపణ
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి ఎదుట ఆందోళన

భైంసా: నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం ఉదయం వేళలో అప్పుడే పుట్టిన శిశువు మృతి చెందిన ఘటన ఆందోళనకు దారితీసింది. వైద్యుడు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే శిశువు మృతి చెందిదని కుటుంబీకులు, బంధువులు ఆందోళనకు దిగారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏరియా ఆసుపత్రి ప్రవేశ మార్గం వద్ద భైఠాయించి ఆందోళన చేశారు. బాధిత కుటుంబీకులు కథనం ప్రకారం.. నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని కోలూర్ గ్రామానికి చెందిన అవదూత్ లలిత(26) అనే గర్భిణీ గురువారం రాత్రి పురిటి నొప్పులతో బాధపడటంతో కుటుంబీకులు ఏరియా ఆసుపత్రిలో చేర్చారు. వైద్య సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు అందించి సాధారణ ప్రసవం కోసం చర్యలు చేపట్టారు. శుక్రవారం ఉదయం 3 గంటల సమయంలో గర్భిణీకి పురిటి నొప్పులు రావడంతో కుటుంబీకులు వైద్య సిబ్బందిని, వైద్యాధి కారిణి సంప్రదించినా స్పందించలేదు. గర్భిణి పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని సాధారణ ప్రసవం కోసం ఎదురుచూడకుండా శస్త్రచికిత్స నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో ఉదయం 9 గంటల ప్రాంతంలో గర్భిణిని ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్‌కు తీసుకువెళ్లి శస్త్రచికిత్స నిర్వహించగా మగ శిశువు జన్మించాడు. అప్పుడే పుట్టిన శిశువు కొద్ది సమయానికే మృతి చెందింది. వైద్యాధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహారించడంతోనే శిశువు మృతిచెందాడని కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డా.కాశీనాథ్‌తో వాగ్వాదానికి దిగారు. శిశువు మృతికి కారకులైన వైద్యాధికారి, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న భైంసా పట్టణ ఎస్ఐ పున్నం చందర్ సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకొని బాధితులను సముదాయించారు. ఘటనకు గల కారణాలను తెలుసుకొని ఆసుపత్రి సూపరిండెంట్‌తో చర్చించారు. ఈ ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు.



ఎస్సైకి ఘటన గురించి వివరిస్తున్న గ్రామస్థులు

వైద్యాధికారిపై కేసు నమోదు..

పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం శిశువు మృతి చెందిన ఘటనకు సంబంధించి పోలీసు కేసు నమోదు అయ్యింది. సంబంధిత ఘటనపై బాధిత కుటుంబ సభ్యుడు అవదూత్ నరేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏరియా ఆసుపత్రి విధి నిర్వాహణలోనున్న వైద్యాధికారి డా. సురేందర్‌పై సెక్షన్ 304(ఏ)పై కేసు నమోదు చేసినట్లుగా టౌన్ ఎస్ఐ పున్నం చందర్ వివరాలను వెల్లడించారు.

అనారోగ్య కారణంగానే మృతి..

అపుడే పుట్టిన శిశువు అనారోగ్య కారణాలతో మృతిచెందినట్లుగా పేర్కొన్నారు. నెలలు పూర్తిగా నిండకపోవడంతో పాటు శిశువు గుండె సక్రమంగా పనిచేయకపోవడం మూలంగా మృతి చెందినట్లు వివరించారు. శిశువును కాపాడేందుకు గాను వైద్యాధికారులు, సిబ్బంది చర్యలు చేపట్టినప్పటికీ ఫలితం లేదు.

- ఆసుపత్రి సూపరిండెంట్ డా.కాశీనాథ్

డీసీహెచ్‌కు ఫిర్యాదు చేశాం..

ఏరియా ఆసుపత్రిలో శిశువు మృతిచెందిన ఘటనపై డీసీహెచ్ డా.సురేష్‌కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసినట్లుగా యువజన కాంగ్రెస్ జిల్లా ప్రతినిధి గోప సాయినాథ్ తెలిపారు. ఇందుకు స్పందించిన డీసీహెచ్ ఘటనపై కమిటీని వేసి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

- గోప సాయినాథ్, యువజన కాంగ్రెస్ నాయకుడు

అవినీతి కేసులో వీఆర్‌వోకు జైలు

ఆదిలాబాద్‌టౌన్: లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన వీఆర్‌వో ఆంపల్లి రవికాంత్‌కు జైలు శిక్ష విధించినట్లు కరీంనగర్ జిల్లా ఏసీబీ ప్రత్యేక జడ్జి పి.భాస్కర్‌రావ్ జైలు శిక్ష విధిస్తూ శుక్రవారం తీర్పునిచ్చారు. ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలం గుబిడిపల్లి గ్రామానికి చెందిన చౌటపల్లి వెంకటేష్ తన వ్యవసాయ భూమికి పట్టాపాసుబుక్ ఇవ్వాలని వీఆర్‌వో ఆంపల్లి రవికాంత్‌ను ఆశ్రయించారు. దీంతో వీఆర్‌వో రవికాంత్ సదరు వ్యక్తి నుంచి వెయ్యి రూపాయలు డిమాండ్ చేయగా చౌటపల్లి వెంకటేష్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. వెంటనే వల పన్ని వెయ్యి రూపాయలు లంచం తీసుకుంటుండగా బస్టాండ్ ప్రాంతంలో పట్టుకొని అతనిపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తర లించారు. ఈమేరకు ఏసీబీ డీఎస్పీ బి.పాపాలాల్, కోర్టు కానిస్టేబుల్ మసూద్ అహ్మద్ సిద్ధిఖీ, న్యాయస్థానం పీపీలతో కలిసి సంబంధిత సాక్షులను ప్రవేశపెట్టారు. నిందితునిపై నేరం మోపిన రెండు సెక్షన్‌లలో వేర్వేరుగా రెండు సంవత్సరాల కఠిన జైలు శిక్షా రూ.2500, మరో సెక్షన్‌లో రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2500 జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పునిచ్చారు. ఈ రెండు శిక్షలు ఏకకాలంలో శిక్షగా పరిగనించాలని తీర్పులో వెల్లడించారు.

జిల్లా పోలీసులు కుటుంబంలా ఉండాలి

- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ ఎం.శ్రీనివాస్

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ జిల్లా పోలీసులు ఒక ఉమ్మడి కుటుంబంలా ఉండాలని జిల్లా ఎస్పీ ఎం.శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీసు క్యాంపు కార్యాలయంలో హెడ్ కానిస్టేబుల్ కొడిమెల సంజీవ్‌కుమార్ కుటుంబానికి రూ.2ల క్షల 5వేల చెక్కును జిల్లా ఎస్పీ అందజేశారు. స్థానిక సీసీఎస్ పోలీసు స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న సంజీవ్‌కుమార్ గత సంవత్సరం డిసెంబర్ 19న గుండెపోటుతో మరణించారు. తలమడుగు గ్రామ నివాసుడైన 2014 నుంచి సీసీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న సమయంలో ఆర్థిక నేరాలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించారు. 2011 సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన ఆయన నాలుగు నెలల నుంచి అనారోగ్యంతో బాధపడుతుండగా గుండె పోటుతో మృతి చెందాడు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీసులు ధృడంగా ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.2.5లక్షల చెక్కును అందించామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు కార్యాలయం పరిపాలనాధికారి డి.పుష్పరాజ్, జూనియర్ అసిస్టెంట్ ఎం.ప్రసాద్, పోలీసు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు,సీసీ ఎం పోతరాజు, ఫిర్యాదుల విభాగం అధికారిణి జైస్వాల్ కవిత తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్‌లో పిచ్చి కుక్కల దాడిలో గేదె మృతి

నిర్మల్‌టౌన్: నిర్మల్ జిల్లా కేంద్రంలోని శాంతినగర్ కాలనీలో గల పిచ్చికుక్కల దాడిలో శుక్రవారం గేదె మృతి చెందింది. కాలనీకి చెందిన అనిల్ పాల వ్యాపారం చేసుకుంటూ జావనం గడుపుతున్నాడు. కాలనీలో పిచ్చి కుక్కలు రోజు రోజుకు పెరిగిపోవడంతో కాలనీ వాసులు సైతం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత వారం రోజుల క్రితం తన ఇంటివద్ద గేదెను కట్టివేయడంతో రాత్రి సమయంలో పిచ్చికుక్కలు దాడి చేశాయి. దీంతో రెండు మూడు రోజుల నుంచి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. సంబంధిత అధికారులు తక్షణమే ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

'అమరవీరుల స్ఫూర్తి యాత్రను అడ్డుకోవడం అప్రజాస్వామికం'

భైంసా: తెలంగాణ రాష్ట్ర సర్కార్ అమరవీరుల స్ఫూర్తియాత్రను అడ్డుకోవడం అప్రజాస్వామికమని టీజేఏసీ నిర్మల్ జిల్లా కన్వీనర్ డా.రామకృష్ణాగౌడ్, టీవీవీ జిల్లా ప్రతినిధి చాకేటి లస్మన్న, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా ప్రతినిధి జె.రాజులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. టీజేఏసీ రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ కోదండరాం నేతృత్వంలో కొనసాగుతున్న అమరవీరుల స్ఫూర్తియాత్రను అడ్డుకోవడం సమజసం కాదన్నారు. పోలీసులు ప్రొఫెసర్ కోదండరాంను అరెస్టు చేయడం, కామారెడ్డి జిల్లా కేంద్రంలో యాత్ర కార్యక్రమ సభస్థలి వద్ద ఏర్పాటుచేసిన టెంట్‌లను కూల్చివేయడం సరికాదన్నారు. తెలంగాణ సర్కార్ ఇకనైనా ప్రజాస్వామిక హక్కులను కాపాడాలని, నియంతృత్వ ధోరణి విధానాలను విడనాడాలని వారు హితవు పలికారు.

పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య



శ్రీదేవి (ఫైల్)

ఇంద్రవెల్లి: ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలో ఇద్దరు యువతులు పురుగుల మందు తాగి ఆత్మహత్యలకు పాల్పడ్డారు. స్థానిక ఎస్సై గంగారాం, మృతుల తల్లిదండ్రుల కథనం ప్రకారం.. మండలంలోని కేస్లా పూర్ గ్రామానికి చెందిన కనక శ్రీదేవి(21) అనే వివాహిత అనారోగ్యంతో మనస్తాపానికి గురై శుక్రవారం రాత్రి కుటుంబ సభ్యులందరూ నిద్రలో ఉండగా పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఈ యేడాది ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలం కొంచనపల్లి గ్రామానికి చెందిన కైలాస్‌తో వివాహం జరిగిందన్నారు.

బ్రహ్మేశ్వర్ తండాలో మహిళ..

కుభీర్ : నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని మర్లగొండ అనుబంధ బ్రహ్మేశ్వర్ తండాకు చెందిన జాదవ్ శిలాబాయి(30) అనే మహిళ గురువారం పురుగుల మందుతాగి మృతి చెందినట్లు కుభీర్ ఎస్సై రమేష్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు శిలాబాయికి 10 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. కొడుకు, కూతురు ఉన్నారు. నాలుగు సంవత్సరాల నుంచి రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతూ చికిత్స పొందుతోంది. గురువారం చెనులోకి వెళ్లి మనస్థాపంతో పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకుంది. చెనులోకి వెళ్లిన శిలాబాయి రాత్రి అయిన ఇంటికీ రాక పోవడంతో తన భర్త జాదవ్ వినోద్ చెనులోకి వెళ్లి చూడగా మృతి చెందింది. శుక్రవారం మృతురాలు తండ్రి, రాథోడ్ ప్రకాష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

తల్లిదండ్రులు మందలించారని బాలిక..



మృతి చెందిన అనిత

ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని వాల్గొండ - హేరాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గోపాలపూర్‌కు చెందిన తార్పే అనిత(14) అనే బాలిక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... అనిత గురువారం మథుర తాండకు వెళ్లి తీజ్ కార్యక్రమాన్ని తిలకించింది. ఆమె తిరిగి ఆలస్యంగా ఇంటికి రావడంతో తల్లిదండ్రులు మందలించారని, దీంతో ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు రిమ్స్‌కు తరలించగా చికి త్స పొందుతూ రాత్రి మృతి చెందినట్లు వారు తెలిపారు. పోలీసులు కేసు న మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మనస్థాపంతో బాలుడి ఆత్మహత్య

నార్నూర్: ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలంలోని లోకారి(బి)కు చెందిన ఇంటర్ విద్యార్థి మెట్‌పల్లి తరుణ్(17) అనే బాలుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఎస్సై హరిశేఖర్ తెలిపారు. గురువారం తన పంట పొలంలో వ్యవసాయ పనులు చేసుకొని ఇంటికొచ్చిన యువకుడు అదే రాత్రి తనకు చదువుకునేందుకు ఆర్థిక స్థోమత లేక డిగ్రీ, ఐటీఐలలో సీటురాక మనోవేదనకు గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై తెలిపారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రేపు మండల విశ్వ బ్రాహ్మణ సంఘం ఎన్నికలు

నర్సాపూర్(జి): నర్సాపూర్ మండల కేంద్రంలోని రామాలయం వద్ద ఉదయం 10 గంటలకు విశ్వ బ్రాహ్మణ సంఘం ఎన్నికలు నిర్వహించచడం జరుగుతుందని విశ్వ బ్రాహ్మణ సంఘం నిర్మల్ జిల్లా కో-కన్వీనర్ కోటగిరి శ్రీధర్, కో కన్వీనర్ కోటగిరి గోపీలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, మండలం నుంచి పెద్ద సంఖ్యలో విశ్వ బ్రహ్మణులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

పట్టణంలో భారీ వర్షం

నిర్మల్‌స్పోర్ట్స్: నిర్మల్ పట్టణంలో శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో భారీ వర్షం కురిసింది. రాత్రి సమయంలో భారీ ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. వర్షం కారణంగా విద్యుత్ అంతరాయం కలిగింది. ఏకదాటిగా వర్షం కురవడంతో రోడ్లన్ని జలమయమయ్యాయి. రోజంతా వేడిగా కనిపించిన వాతావరణంలో రాత్రి సమయంలో వర్షం పడడంతో ప్రజలు ఒక్కింత ఉపశమనం పొందారు.

మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించిన కమిషనర్

నిర్మల్‌టౌన్: పట్టణంలోని శాంతినగర్ కాలనీలో నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లను మున్సిపల్ కమిషనర్ త్రియంబకేశ్వర్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ క మిషనర్ ఇంటింటా తిరుగుతూ మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం కమిషనర్ త్రియంబకేశ్వర్‌రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వద్ద మరుగుదొడ్లను నిర్మించుకొని స్వచ్ఛ నిర్మల్‌కు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ సంతోష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అక్షయ పాత్రకు పాత్రల అందజేత

నిర్మల్‌కల్చరల్: అక్షయ పాత్ర నిర్వాహణకు గాను పాత్రలను సితావ ర్ సత్యనారాయణ నిర్వాహకులు సాయి దీక్ష సేవా సమితి అధ్యక్షుడు లక్కడి జగన్‌మోహన్‌రెడ్డి అందజేశారు. అంతకు ముందు గండి రామన్న ఆలయంలో లక్ష్మిగణపతి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రవీందర్, ఆర్ఐ సాయినాథ్, పూజారి అనురాగ్‌శర్మతో పాటు చిన్నయ్య, పరమేశ్వర్, విశాల్, నగేష్‌లున్నారు.

విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

నిర్మల్‌టౌన్: పట్టణంలోని శాంతినగర్ కాలనీలో ప్రభుత్వం నుంచి మంజూరైన ఏక రూప దుస్తులను కౌన్సిలర్ నూతుల భూపతిరెడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ భూపతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సాయ న్న, వేణు, సాయి, సతీశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుమ్మరి భవన నిర్మాణానికి భూమి పూజ

దిలావర్‌పూర్: మండల కేంద్రంలో రూ.5 లక్షలతో నిర్మించనున్న కుమ్మరి సామాజిక సంఘం భవనానికి శుక్రవారం అడెల్లి పోచమ్మ దేవాలయ ధర్మకర్త ధని రవి, ఏఎంసీ డైరెక్టర్ నర్సయ్యలు భూమి పూజ చే శారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కోడే రాజేశ్వర్, సప్పల రవి, ముథోల్ నరేందర్, ఎస్ఎంసీ ఛైర్మన్ నంద ముత్యం, శ్రీనివాస్, పండరి, మహేశ్‌లున్నారు.

నేడు కిక్ బాక్సింగ్ సెలక్షన్స్

నిర్మల్‌స్పోర్ట్స్: నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక జుమ్మేరాత్‌పేట్ పాఠశాలలో శనివారం నిర్మల్ జిల్లా కిక్ బాక్సింగ్ ఆధ్వర్యంలో సెలక్షన్ పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కిక్ బాక్సింగ్ అధ్యక్షుడు చందు స్వామి అన్నారు. ఇందులో అండర్ 10, 12, 14, 17 సంవత్సరాల్లోపు విద్యార్థిని విద్యార్థులకు కిక్ బాక్సింగ్ సెలక్షన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలను ఉదయం 11 గంటలకు ప్రారంభించడం జరుగుతుందన్నారు.

త్రిఆర్స్ ప్రగతిని పర్యవేక్షించిన మానిటరింగ్ టీం

దిలావర్‌పూర్: మండలంలోని పాఠశాలల్లో అమలు చేస్తున్న త్రి ఆర్స్ ప్రగతిని జిల్లా మానిటరింగ్ టీం సభ్యులు శుక్రవారం మాడేగాం, లోలం, దిలావర్‌పూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి ప్రగతిని పరిశీలించారు. సెక్టోరల్ అధికారి సలోమి కరుణ, నేతృత్వంలోని సభ్యులు పడాల రవీంద్ర(ఇంగ్లీష్), హరి ప్రసాద్(గణితం), సీహెచ్. సుమతి(తెలుగు)లు పాఠశాలను పరిశీలించిన వారిలో ఉన్నారు.

సినిమా గైడ్ నిర్మల్



తిరుమల: నేనే రాజు నేనే మంత్రి
వేంకటేశ్: జయ జానకి నాయకా
నారాయణ: ఫిదా

పారిశుధ్య నిర్వహణలో ఆలసత్వం వద్దు

దిలావర్‌పూర్: గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణలో ఆలసత్వం వహించవద్దని ఎంపీడీవో మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలో పంచాయితీ కార్యదర్శులకు శుక్రవారం దోమల నివారణ మందును పంపిణీ చేశారు. మురికి కాలువల్లో పూడికను వెంట వెంటనే తొలగించడంతో పాటు మురుగు బయటకు వెల్లి పోయేలా ఏర్పాట్లు చేయాలన్నారు. మురికి కాలువల్లో దోమలు వృద్ధి చెందకుండా డి-లార్వా మందును స్ప్రే చేయాలన్నారు. దోమలు వృద్ధి చెందడానికి అనుకూలంగా ఉన్న ప్రదేశాల్లో సై తం దోమల నివారణ మందులను పిచికారి చేయాలని ఆయన సూచించారు. దిలావర్‌పూర్, నర్సాపూర్(జి) గ్రామ పంచాయితీకి కేజీన్నర, మిగతా గ్రామ పంచాయితీలకు అరకేజీ డి-లార్వా మందును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు శ్రీనివాస్‌గౌడ్, కిరణ్, హరితలు పాల్గొన్నారు.



దోమల నివారణ మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

కురిసిన వర్షం.. రైతుల హర్షం

నిర్మల్ అగ్రికల్చర్: పక్షం రోజులు మొఖం చాటేసిన వరణుడు ఎట్టకేలకు కరుణించాడు. గురువారం సాయంత్రం, రాత్రి జిల్లాలో పలు ప్రాంతాల్లో ఓ మోస్తారు వర్షం కురిసింది. వరుణుడు కరుణించటంతో పంట చూసినా మెట్ట పంటలైనా ప్రత్తి, మొక్క జొన్న, సొయాబీన్, కందులు, మినుము పంటలకు జీవం పోసినట్లు అయ్యింది. వర్షం కురుయటంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతుంది. పంటలకు రసాయన ఎరువులు వేయటంలో రైతులు గ్రామాల్లో బిజీగా కనిపిస్తున్నారు. జిల్లాలో ఈ ఖరీఫ్‌లో సొయా 34వేల హెక్టర్లు, ప్రత్తి 56 వేల హెక్టర్లు, మొక్కజొన్న 10వేల హెక్టర్లు, కందులు 7వేల హెక్టార్లు, ఇతర అపరాల పంటలు, 12వేల హెక్టర్లలో సాగు చేశారు.



పంట చేనుకు ఎరువులను తరలిస్తున్న రైతులు

రుబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన

నర్సాపూర్(జి): నర్సాపూర్ మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థులకు రుబెల్లా, మీజిల్స్ వ్యాక్సిన్‌పై సీహెచ్‌వో రాజేశ్వర్ పాండే అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీహెచ్‌వో మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్‌ను 9 నెలల నుంచి 15 సంవత్సరాల్లో పిల్లలందరికీ రుబెల్లా, మీజిల్స్ వ్యాక్సిన్ టీకాలను వేయించాలన్నారు. ఈ టీకాలను ఈ నెల 17వ తేదీ నుంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు తప్పని సరిగా తమ పిల్లలను ఈ టీకాలను వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సయ్యద్‌అర్షద్, మహమ్మద్ ఆసిఫ్, సాజిద్‌ఖాన్, టీఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ హైమద్‌ఆలీ, నాయకులు గౌసొద్దిన్, ఉప సర్పంచ్ రైస్‌ఖాన్, ఏఎన్ఎంలు సునందా, శకుంతల, సూపర్‌వైజర్ వేణురావులున్నారు.



రుబెల్లాపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడికి మాతృవియోగం

ఖానాపూర్: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు యాసూఫ్‌ఖాన్, ఖానాపూర్ మాజీ ఎంపీటీసీ అనీస్‌ఖాన్‌ల తల్లి నుర్జాహాబేగం గురువారం అర్థరాత్రి నిర్మల్‌లో గుండెపోటుతో మృతి చెందారు. శుక్రవారం ఆమె మృతదేహానికి వారి స్వగ్రామమైన ఖానాపూర్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. యాసూఫ్‌ఖాన్, అనీస్‌ఖాన్‌ల తల్లి మృతి చెందడంతో వారి కుటుంబానికి పలువురు ప్రముఖులు పరామర్శించారు. ఉదయం ఏపీపీఎస్సీ మాజీ సభ్యులు పైడిపెల్లి రవీందర్‌రావు, సాయంత్రం టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వి.సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి సంస్థ సభ్యుడు కల్వకుంట్ల నారాయణలతో పాటు ఖానాపూర్ పట్టణానికి చెందిన పలు పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు పరామర్శించారు.

పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు





గొల్లభామ, చిన్ని కృష్ణుని వేషాధారణలో చిన్నారులు

నిర్మల్ కల్చరల్: స్థానిక వాసవి స్కూల్‌లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు గోపికలు చిన్ని కృష్ణుడి వేషధారణలో పాఠశాలకు వచ్చారు. ఆనంతరం విద్యార్థులకు పాఠశాలలో పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. చిన్నారి సయూరీ గోపీక వేషధారణ అందరని అలరించింది.

పాఠశాల విద్యార్థులకు విరాళాల అందజేత

నిర్మల్ రూరల్: వెంకటాపూర్ ప్రాథమికొన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఆ గ్రామ ప్రజలు విరాళాలను అందజేశారు. సర్పంచ్ లక్ష్మినారాయణరెడ్డి తల్లితండ్రుల జ్ఞాపకార్థం పిల్లలకు ఏకరూప దుస్తులకు అయ్యే ఖర్చులను విరాళంగా అందించారు. అదే విధంగా పీఏసీఎస్ ఛైర్మన్ కొరిపల్లి రామేశ్వర్‌రెడ్డి తన తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులకు టై, బెల్ట్‌లను అందించారు. టీఆర్ఎస్ నాయకులు ముత్యంరెడ్డి విద్యార్థులకు షూలను విరాళంగా అందించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త కొరిపల్లి దేవేందర్ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, మధ్యాహ్న భోజనం ప్లేట్లను విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఎస్ఎంసీ ఛైర్మన్ రేంజర్ల నర్సయ్య, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

18న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

నిర్మల్‌స్పోర్ట్స్: జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 18న ఉదయం 10.30గంటలకు ఆదిలాబాద్ జెడ్పీ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు జెడ్పీ సీఈవో జితేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి జెడ్పీ చైర్ పర్సన్ శోభారాణి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మంత్రులు అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, జోగు రామన్నలు హాజరు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశానికి జెడ్పీటీసీలు, అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

'అన్సారీ వ్యాఖ్యలు బాధాకరం'

నిర్మల్ కల్చరల్: ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ పదవీ విరమణ సందర్భంగా చేసిన వ్యాఖ్యలు బాధకరమని నిర్మల్ జిల్లా బీజేపీ నాయకులు అన్నారు. నిర్మల్ రిలే దీక్షలో అయ్యన్నగారి భూమయ్య, రావులరాంనాథ్, ఒడిసెల శ్రీనివాస్‌లు మాట్లాడులూ దేశంలో ముస్లీంలకు భద్రత లేదనడం ఆయన హోదాకు తగదన్నారు. అన్సారీ వ్యాఖ్యలు హిందువుల మనోభావాలు దెబ్బ దీశాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆడెపు సుధాకర్, అంజుకుమార్‌రెడ్డి, రాజేంధర్, శ్రావణ్‌రెడ్డిలున్నారు.

'సెలవు దినాల్లో పాఠశాలలు నిర్వహించరాదు'

నిర్మల్‌స్పోర్ట్స్: ప్రైవేటు పాఠశాలలు సెలవు దినాల్లో పాఠశాలలు నిర్వహించవద్దని తెలంగాణ ప్రైవేటు టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ షబ్బీర్‌ఆలీ, ప్రధాన కార్యదర్శి నిరుపమ సంజయ్‌లు కోరారు. పండుగ రోజుల్లో, ఇతర సెలవు దినాల్లో పాఠశాలలు నిర్వహించినట్లయితే విద్యార్థులు ఆట విడుపు ఉండదన్నారు. విద్యార్థులపై భారం పడకుండా చదువు నేర్పాలే తప్ప నిబంధనలు ఉల్లంగిచరాదని వారు పేర్కొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన సర్పంచ్

సోన్: మండల కేంద్రంలో ఆయా కాలనీల్లో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు కృష్ణ ప్రసాద్‌రెడ్డిలు శుక్రవారం పరిశీలించారు. రోడ్డు నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వారి వెంట స్థానిక టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పెంబిలో రేపటి నుంచి కబడ్డీ పోటీలు

పెంబి: పెంబి మండల కేంద్రంలో ఆదివారం నుంచి పెండల సురేష్ స్మారకార్థం కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు లయన్స్ యూత్ అధ్యక్షుడు తులాల సురేష్ అన్నారు. లయన్స్ యూత్ ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి బహుమతిగా నిలిచిన వారికి రూ. 4 వేలు, రెండో బహుమతికి రూ. 2 వేలను అందించడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో పాల్గొనడం కోసం రూ.350 ఎంట్రీ ఫీజు చెల్లించాలన్నారు. ఆసక్తి గల వారు 9603026705, 9640079527 కు సంప్రదించాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

ఖానాపూర్: మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీ కొన్న ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పెంబి మండలం పస్పుల్లా బీట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ముస్తాక్, అటవీ శాఖ అటెండర్ రాజేశ్వర్‌లు ఇద్దరు ఒక ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. తర్లపాడ్ గ్రామానికి చెందిన అల్లెపు రవి అనే ట్రాక్టర్ డ్రైవర్ ఖానాపూర్ వైపు నుంచి తర్లపాడ్‌కు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా రోడ్డు ఒక వైపు బాగా లేకపోవడంతో ఇద్దరు ఒకే వైపు ఖానాపూర్ మార్కెట్ యార్డు వద్ద గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద వీరి ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ముస్తాక్ తలకు తీవ్రాయాలయ్యాయి. అల్లెపు రవికి దవడ విరిగి తీవ్ర రక్తస్రావం అవ్వడంతో వీరిద్దరిని ఖానాపూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గాయపడిన వీరికి ప్రథమ చికిత్స అందించిన అనంతరం వీరిని ఇక్కడి వైద్యులు నిర్మల్‌కు రిఫర్ చేశారు. రాజేశ్వర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఇదిలా ఉండగా ఖానాపూర్ నుంచి క్షతగాత్రులను త్వరగా నిర్మల్‌కు త రలించాలని వైద్యులు చెప్పడంతో రవి కుటుంబ సభ్యులు 108కు ఫోన్ చేయగా ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడించాలని 108 సిబ్బంది పేర్కొన్నారు. దీంతో 108 సిబ్బందితో ఫోన్ మాట్లాడాలని రవి కుటుంబ సభ్యులు ఖానాపూర్ వైద్యులను, సిబ్బందిని ఎంత బతిమిలాడిన తమ డ్యూటీ కా దంటే కాదని దాట వేశారు. రవి కుటుంబ సభ్యులు ఆసుపత్రి సూపరిండెంట్‌కు ఫిర్యాదు చేసేంత వరకు కనీసం స్పందించలేదు. దీంతో 108 వా హనం వచ్చే సరికి ఆలస్యమైంది.

ఎంఎస్ఎఫ్ బంద్ విజయవంతం

ఖానాపూర్: మండల కేంద్రంలో ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ నాయకులు పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలను బంద్ చేయించారు. ఆనంతరం మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ మండలాధ్యక్షుడు ప్రవీణ్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో వచ్చిన 100 రోజుల్లోనే పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెడుతామని చెప్పిన బీజేపీ ఇప్పటి వరకు ఆ మాటను నిలబెట్టుకోలేదన్నారు. వెంటనే పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ కోసం బిల్లు ప్రవేశ పెట్టేలా తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఢిల్లీకి అఖిల పక్షాన్ని తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ నాయకులు హరీష్, ప్రవీణ్, ప్రణీత్, విజయ్, రాములు, మనోజ్, శివ, ఎలియాస్, కల్యాణ్, వికాస్, రాజులున్నారు.

ఘనంగా జాతీయ రైతు సదస్సు

పెంబి: పెంబి ఎస్‌బీఐ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ రైతు సదస్సు కార్యక్రమాన్ని పెంబి ఎస్‌బీఐ బ్యాంకు ఆవరణలో ఘనంగా నిర్వహించారు. రైతుల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రణధీర్ కుమార్, సిబ్బంది ప్రజ్యోత్, యూసుఫ్, ఎస్ఐ సంజీవ్ కుమార్, రైతులు సుధాకర్, రాజేందర్‌రెడ్డి, నర్స య్య, సుంచు ఎల్లయ్య, గోవింద్‌లున్నారు.

స్వచ్ఛ భారత్‌పై అవగాహన ర్యాలీ

మామడ: మండలంలోని దిమ్మదుర్తి గ్రామంలో విద్యార్థులతో శుక్రవారం స్వచ్ఛ భారత్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు వీధుల గుండా తిరుగుతూ ప్రతీ ఒక్కరు తమ వ్యక్తి గత మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేఖర్, ఈవోపీఆర్డీ కమలాకర్, ఏ పీవో జయదేవ్, సర్పంచ్ రత్నయ్య, ఉపాధ్యాయులు, వీడీసీ సభ్యులున్నారు.

రేపు శాంతి ర్యాలీని విజయవంతం చేయాలి

ఖానాపూర్: ఆలిండియా జమియతే ఉల్మా ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించనున్న శాంతి ర్యాలీని విజయవంతం చేయాలని ఆ సంఘం మండల కన్వీనర్ మౌలానా షాహిద్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ర్యాలీ ఖానాపూర్‌లోని విశ్రాంతి భవనం వద్ద ప్రారంభం అయ్యి శాంతినగర్ మీదుగా తెలంగాణ చౌక్ వరకు కొనసాగుతుందని ఇదే రోజు దేశ వ్యాప్తంగా శాంతి ర్యాలీ ఉంటుందన్నారు. ఈ శాంతి ర్యాలీలో అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అభ్యసన సామర్థ్యాల పెంపునకు కృషి చేయండి

లక్ష్మణచాంద: పిల్లల అభ్యసనా సామర్థ్యాల పెంపునకు కృషి చేయాలని మానిటరింగ్ కమిటీ నోడల్ ఆఫీసర్ తోడిషెట్టి పరమేశ్వర్ అన్నారు. శుక్రవారం కమిటీ సభ్యులతో కలిసి మండలంలో పర్యటించారు. వడ్యాల్, పీచర, మల్లాపూర్, చింతల్‌చాంద గ్రామాలలో గల ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థుల అబ్యసనా సామర్థ్యాలపై పరిశీలించారు. ఉపాధ్యాయులకు చదవటం, రాయటం, అర్థమెటిక్ నైపుణ్యాల పెంపుదలలో తగుసలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌పీలు గంగాధర్, రవికుమార్, నాగయ్య తదితరులున్నారు.

వర్షాలు లేక ఎండుతున్న పంటలు

● 40 రోజులుగా జాడలేని వర్షం ● ఆందోళన రైతులు

పెంబి: చిరు జల్లులు కురియగానే పంటల సాగుకు ముందడుగు వేసిన రైతులు ఇప్పుడు వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. ఖరీఫ్ పంటలు ఎండకు ఎండుముఖం పడుతున్నాయి. పెంబి మండలంలో తొలకరి వర్షాలు కురిసిన వెంటనే రైతులు భూమిలో విత్తనాలు వేశారు. వర్షాలతో భూమి తడిగా ఉండటంతో రైతులు వేసిన విత్తనాలు మొలకెత్తాయి. ఖరీఫ్ సీజన్‌లో భాగంగా పత్తి, పెసర, సోయా, మినుము, కంది, మొక్కజొన్న, పసుపు పంటలను రైతుల సాగు చేశారు. పత్తి కలుపు తీసి సిద్ధం చేసుకున్న రైతులు సరిపడా వర్షాలు కురవక పోవడంతో ఆందోళన చెందుతున్నారు. వర్షాలు కురవక బోరు బావులు ఉన్న రైతులు స్పింక్లర్లు, డ్రిప్‌ల ద్వారా పంటలకు నీటిని అందిస్తున్నారు. ఎకరం పంట చేను తోడేందుకు సుమారు 6 గంటల సమయం పడుతుందని రైతులు పేర్కొంటున్నారు. బావులలో నీరు కూడా సరిపోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో రెండు, మూడు రోజుల్లో వర్షాలు ముఖం చాటెస్తే రైతులకు తీవ్ర నష్టాలు వాటిల్లే పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం పెసర పంట, సోయా, పత్తి పంటలకు పూత వచ్చే దశలో ఉంది. మొక్కకు సరైన నీటి శాతం లేక పోవడంతో తక్కువ పూత రావడం, వచ్చిన పూత ఎండ వేడికి రాలి పోవడంతో అన్నదాత ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. పెసర పంటకు ఒక సారి పూత రాలితే మరో సారి పూత రాక పోవడంతో పెసర సాగు ప్రశ్నార్థకంగా మారింది. పత్తి పంట ఎదిగే దశలో ఉండటంతో వర్షాలు అత్యవసరంగా మారింది.


స్పింక్లర్లతో పంటకు నీటిని అందిస్తున్న దృశ్యం

స్పింక్లర్లతో నీటిని అందిస్తున్నాం..



గత 45 రోజుల క్రితం పత్తి విత్తనాలు వేశాను. తొలకరి వర్షాలకు విత్తనాలు మొలకెత్తాయి. ఇప్పుడు వర్షం లేక పోవడంతో ఎండుముఖం పడుతున్నాయి. బోరు ద్వారా స్పింక్లర్లు ఏర్పాటు చేసి నీటిని అందిస్తున్నాం. బావిలో కూడా సరిగా నీరు లేక పోవడంతో ఇబ్బంది ఎదుర్కొనాల్సి వస్తుంది. వర్షాలు కురియకపోతే పంటలు పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఉంది.

- పాకాల సంతోష్ , పెంబి , రైతు

వర్షాలు పడుతలేవు..



ఈ ఏడాది వాన దేవుడు మా మీద పగబట్టి ండు. వానలు లేక ఈ ఏడాది పంటలు ఎండుతున్నాయి. బోర్లలో నీరు తగ్గింది. వాన కాలం సగం అయ్యింది. వర్షాలు పూర్తిగా పడుతలేవు. ఇప్పటికీ వానలు లేకపోతే భయమైతంది. ఎట్ల బ్రతకాలో అర్థం కావడం లేదు.

- గుగ్గిల్ల భూమేష్, పెంబి , రైతు

నామమాత్రంగా మండల సర్వసభ్య సమావేశం

కడెం: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించేందుకు అధికారులు నానా పాట్లు పడుతున్నారు. మూడు నెలలకు ఒక సారి నిర్వహించే సమావేశానికి ఎంపీటీసీలు సర్పంచ్‌లు, అధికారులు పూర్తి స్థాయిలో హాజరు కావడం లేదు. కోరం పూర్తి స్థా యిలో హాజరు కాకపోవడంతో గతంలో వాయిదా పడిన సందర్భాలున్నాయి. శుక్రవారం ఎంపీపీ భుక్య అమ్మి అధ్యక్షతన జరిగిన సమావేశానికి సభ్యులు రాక కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. చివరకు అధికారులు కోరం కోసం అధికారులు వాహనాలు ఏర్పాటు చేసి మరి సమావేశానికి రప్పిస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఉదయం 11 గంటలకు ప్రారంభం కావలసిన సమావేశం 1 గంటకు కొంతమందితో ప్రారంభమైంది. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ అధికారులు మాట్లాడుతూ రైతులకు సంబంధించిన సమగ్ర సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నామని తెలిపారు. అలాగే వైద్య ఆరోగ్యశాఖ అంశంపై డాక్టర్ మానస మాట్లాడుతూ. ఈ నెల 17 నుండి నిర్వహించే మీజిల్స్, రూబెల్లా టీకాలను పిల్లలకు తప్పక వేయించాలన్నారు. ఉపాధిహామీ అంశంపై ఈసీ సుభాష్, మాట్లాడుతూ. ఉపాధి హామీ ద్వారా అందరికీ జాబ్ కార్డ్ ఇచ్చి వంద రోజులు పని దినాలు కల్పింస్తున్నామన్నారు. మండలంలో 14 పాఠశాలలకు వంట షెడ్‌లు మంజూరయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విలాస్ కుమార్‌గౌడ్, మండల కో-అప్షన్ సభ్యుడు అయ్యాజ్, వైస్ ఎంపీపీ సంతోష్‌రెడ్డి, సభ్యులు తిరుపతి, గంగాధర్, మమత, కళావతి, సర్పంచులు రాజేశం, గంగామణి, చిన్నయ్య, లక్ష్మి, తదితరులున్నారు.


సభ్యుల కోసం ఎదురుచూస్తున్న దృశ్యం

విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలి

ఖానాపూర్: రాష్ట్రంలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నవ తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు రాజులదేవి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం శుక్రవారం ఎస్‌టీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆయన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించడంలో ఈ ప్రభుత్వం విఫలమైందన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత పాటించాలన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు వెంటనే డీఎస్సీని ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కా ర్యదర్శి నీరటి రాకేష్, అధికార ప్రతినిధి కత్తి సురేష్, స్థానిక నాయకులు నవీన్, సాయి. శ్రావణ్‌లున్నారు.

'ప్రతీ ఒక్కరు వ్యక్తి గత మరుగుదొడ్లు నిర్మించుకోవాలి'

లక్ష్మణచాంద: వంద శాతం వ్యక్తి గత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని జెడ్పీటీసీ అడ్వాల పద్మ రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఓడీఎస్(వంద శాతం బహిరంగ మల విసర్జన రహిత గ్రామాల పథకం)పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అందరం వ్యక్తి గత మరుగు దొడ్లు నిర్మించుకొని ఉపయోగిస్తామని స్థానికులతో కలిసి ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ వనజ స్థానిక సర్పంచ్ బి. నారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ

సోన్: మండల కేంద్రంలో చాకలి విగ్రహ ప్రతిష్ఠాపన కోసం శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కృష్ణంరాజు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ వెనకబడిన వర్గాల కొరకు భూ సంస్కరణ చట్టం, కౌలు దారులకు సంక్షేమ హక్కుల రైతుల తరపు నుంచి బ్రిటిష్ వారిపై పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కృష్ణప్రసాద్‌రెడ్డి మార్కంటి జీవన్, ఎంబడి చంద్రశేఖర్, నర్సింహులు, గంగాధర్ షిండే, రజక సంఘం అధ్యక్షుడు సుంకేట పోశెట్టి, అర్గుల పోశెట్టి, రజక సంఘం మండలాధ్యక్షుడు నర్సయ్య, పోశెట్టి, దళిత సంఘాల నాయకులు కాంతయ్య, రాజేశ్వర్‌లు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

నగదు రహిత లావాదేవీలపై అవగాహన కల్పిస్తున్నాం



రవి కుమార్, మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆంధ్రజ్యోతి: నగదు రహిత లావాదేవీలపై ప్రజలకు అవగాహనకల్పిస్తున్నా రా..?

అధికారి: మండల కేంద్రం నర్సాపూర్‌తో పాటు కుస్లీ గ్రామంలో ప్రజలకు నగదు రహితంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాం. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పెట్రోల్ పంప్, ఫెర్టిలైజర్, ఇతర వ్యాపారులకు స్వైప్ మిషన్లను అందించాం.

ఆంధ్రజ్యోతి: రైతులకు పంట రుణాలు సక్రమంగా అందిస్తున్నారా..?

అధికారి: ఇప్పటి వరకు 700 మంది రైతులకు పంట రుణాలు అందించాం. ఇంకా రుణాలు తీసుకొని రైతులు సకాలంలో బ్యాంకులో సంప్రదిస్తే త్వరలో రుణాలు అందిస్తాం.

ఆంధ్రజ్యోతి: కొత్తగా రైతుల రుణాలను ప్రారంభించారా..రుణం పొందేందుకు ఏ పత్రాలు అవసరం..?

అధికారి: అవును ప్రారంభించాం. రుణం పొందేందుకు బ్యాంకు ఖాతాదారుడై ఉండాలి. కల్లూర్, దిలావర్‌పూర్ బ్యాంకుల నుంచి ఎలాంటి బకాయి లేదని సంబంధిత బ్యాంక్ మేనేజర్ నుంచి ధృవ పత్రం లాంటి పత్రాలు సమర్పించాలి. దీని ద్వారా రుణం అందజేస్తాం.

ఆంధ్రజ్యోతి: బ్యాంకు ఏటీఎం 24 గంటలు తెరిచి ఉంచడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు, దీనిపై మీరేమంటారు..?

అధికారి: అవును నిజమే. భద్రత కారణాల వల్ల ఏటీఎంను ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తెరిచి సేవలందిస్తున్నాం. పోలీసు శాఖ అనుమతుల రాగానే 24 గంటలు ఏటీఎం సేవలను అందిస్తాం.

-నర్సాపూర్ (జి)

రేపు బాసరకు ఎంపీ కవిత రాక

లోకేశ్వరం: ప్రముఖ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసరకు ఆదివారం ఎంపీ, రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రానున్నట్లు నియోజకవర్గ జాగృతి కన్వీనర్ ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. బాసరలో నిర్వహించనున్న కవి సమ్మేళనంలో ఆమె పాల్గొంటారని, అలాగే ఉదయం 9 గంటలకు జీఎస్ గార్డెన్‌లో జరుగనున్న సమావేశంలో కళాకారులకు ప్రశంసాపత్రాలతోపాటు మెమెంటోలను అందజేస్తారన్నారు. కళాకారులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు. పేర్లు నమోదుచేసుకునేవారు 9912267973 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

వైద్యాధికారిపై కేసు నమోదుకు నిరసన

● సామూహిక సెలవుల్లో ఏరియా ఆసుపత్రి వైద్య బృందం



సూపరింటెండెంట్‌కు సెలవు పత్రాన్ని అందిస్తున్న వైద్యాధికారులు

భైంసా: స్థానిక ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం శిశువు మృతి చోటు చేసుకున్న ఘటనలో పోలీసు కేసు నమోదు కావడాన్ని నిరసిస్తూ ఆసుపత్రిలోని రెగ్యులర్, కాంట్రాక్టు వైద్యాధికారులు సామూహిక సెలవు పెట్టారు. రాత్రి తొమ్మిదిన్నర గంటల ప్రాంతంలో ఆసుపత్రిలో సమావేశమైన వైద్యాధికారులు విధి నిర్వహణలోనున్న వైద్యాధికారి సురేందర్‌పై బాధిత కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసిన ఘటనపై చర్చించారు. పెరిగిన పని భారం, సిబ్బంది కొరత, అంతంత మాత్రంగానే వసతులు, సౌకర్యాలున్నప్పటికీ ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చే క్రమంలో అంకిత భావంతో వ్యవహరిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో కేసు నమోదు కావడం పట్ల వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. కేసు నమోదును నిరసిస్తూ సామూహిక సెలవు పెట్టేందుకు సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగానే ఆసుపత్రిలోని రెగ్యులర్, కాంట్రాక్టు వైద్యులు సామూహికంగా సెలవు పత్రాన్ని ఏరియా ఆసుపత్రి వైద్యాధికారికి అందించారు.

ఖత్‌గాంలో ఉచిత వైద్యశిబిరం

భైంసా రూరల్: మండలంలోని ఖత్‌గాంలో గురుకృష వొకేషనల్ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం విద్యార్థులు శుక్రవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. రక్తపోటు, మధుమేహం, గుండెపోటు, ఊబకాయం, కాన్సర్, రోడ్డు ప్రమాదాల నివారణపై వైద్యులు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వేదం పాఠశాల డైరక్టర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, సంపూర్ణ ఆరోగ్యం కోసం మార్చుకోవాల్సిన వ్యక్తిగత అలవాట్లు, తీసుకోవాల్సిన ఆహారం, పాటించాల్సిన నియమాలు, పెరటి మొక్కల్లో ఉన్న ఔషద గుణాలను వివరించారు. అనంతరం గ్రామంలోని 50 మంది రోగులను పరీక్షించి, ఉచితంగా మందులను అందజేశారు. ఔషద గుణాలున్న తులసిమొక్కలను పంపిణీచేశారు. దృష్టిలోపమున్నవారిని కంటి వైద్యనిపుణుడు నరహరి పరీక్షించి, మందులను అందజేశారు. సర్పంచ్ వీ.రాము, ఆరోగ్యభారతి జిల్లా సంయోజకుడు డా.రామకృష్ణగౌడ్, కంటివైద్య నిపుణుడు సరుకుట్ల నరహరి, వైద్యులు సాయి, అర్జున్, హెల్త్ సూపర్‌వైజర్ సోమ్‌నాథ్, గురుకృప కళాశాల డైరక్టర్ ప్రసన్నరాణి, అంగన్‌వాడీ కార్యకర్త సురేఖ, గ్రామస్థులు పాల్గొన్నారు.

'రైతుల కోసమే బ్యాంకు సేవలు'

ముథోల్: రైతులకు సేవలందిచడం కోసమే బ్యాంకులు ఉన్నయని ముథోల్ ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ రామ్మోహన్ బాబు అన్నారు. శుక్రవారం ముథోల్ ఎస్‌బీఐ శాఖ ఆధ్వర్యంలో ఖాతాదారులుగా ఉన్న రైతులకు బ్యాంకు సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా బ్యాంకుకు వచ్చిన ప్రతీ ఒక్కరికి మర్యాద పూర్వకంగా పలుకరిస్తూ బ్యాంకు పథకాల గురించి వివరిస్తున్న బ్యాంకు నుంచి అర్హులైన రైతులకు రుణ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. బ్యాంకు సేవలను ప్రతీ ఒక్కరు వినియోగించుకుని మరింత అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది. నిఖీల్, మనోహర్, కుమార్, దుర్గరావ్, శేఖర్, రైతులు పోతన్న యాదవ్ శంకర్, పోశెట్టి, ముత్తన్న తదితరులు ఉన్నారు.

'తట్టు, పొంగు వ్యాధుల నివారణకు కృషి చేయాలి'

భైంసా రూరల్: తట్టు, పొంగు (మీజిల్స్, రుబెల్లా) నివారణకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని డిప్యూటీ డీఎం హెచ్‌వో డా. మురళీకృష్ణ సూచించారు. శుక్రవారం భైంసా మండల పరిషత్ కార్యాలయంలో మీజిల్స్ రుబెల్లా టీకాల కార్యక్రమంపై అవగాహన కలిగించారు. ఇవి ప్రాణంతక వ్యాధులని, వాటిని నివారించేదుకు ఒకే వ్యాక్సిన్‌ను రూపొందిచారన్నారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయసు వారిని గుర్తించి టీకాలను వేయించాలన్నారు. ఈ సందర్భంగా ప్రచార పోస్టర్లను విడుదల చేశారు. హెల్త్ సూపర్‌వైజర్ సోమ్‌నాథ్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

భైంసా: డివిజన్ పరిధిలోని ఆర్టీసీ సమస్యల పరిష్కారం కోసం శనివారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు భైంసా ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్ సారయ్య తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు సమస్యలను 7382171504 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

దుర్గంధం వెదజల్లుతున్న ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం

● చెత్తా, చెదారంలో పందుల స్వైర విహారం ● ప్రయాణికులకు ఇబ్బందులు



ముథోల్ ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం



బస్టాండ్ ఆవరణలో మురికి నీరు, దుర్గంధం

ముథోల్: నియోజకవర్గ కేంద్రమైన ముథోల్ బస్టాండ్‌లో దుర్గంధం వెదజల్లుతోండడంతో ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బస్టాండ్ ఆవరణలోని నీటిట్యాంకు పక్కన బురద, అలాగే ఆవరణలో పేరుకుపోయిన చెత్తా, చెదారంలో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో ప్రయాణ ప్రాంగణంలో దుర్గంధం వెదజల్లుతోందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనునిత్యం ఈ బస్టాండ్ నుంచి నిజామాబాద్, హైదరాబాద్, ధర్మాబాద్ ప్రాంతాలకు వందలాది బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. దీంతో ఆయా ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు బస్సుల కోసం నిరీక్షిస్తుంటారు. బస్టాండ్ ఆవరణలో అపరిశుభ్ర వాతావరణం కారణంగా దుర్గందం వ్యాపిస్తుందని వారు పేర్కొంటున్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి, సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలి



బస్టాండ్ ఆవరణలో అపరిశుభ్ర వాతవరణంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరిస్తే ప్రయాణికులకు ఇబ్బందులు తొలగుతాయి

- సాయికుమార్, ప్రయాణికుడు

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు'

కుభీర్: సేంద్రియ వ్యవసాయ సాగుతో అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి రామ్‌చందర్‌నాయక్ అన్నారు. పరంపరాగత్ కృషి వికాస్ యోజన పథకంలో భాగంగా మండలంలోని కస్రా గ్రామంలో రైతులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. సేంద్రియ ఎరువులు వాడకంతో భూమిలో పంటలకు కావాల్సిన పోషకాలు అభివృద్ధి చెందుతాయన్నారు. దీంతో పంటలు ఆరోగ్యంగా ఎదుగుతాయని, దిగుబడులు కూడా ఆశించిన స్థాయిలో సాధించవచ్చని పేర్కొన్నారు. సేంద్రియ సాగుతో పెట్టుబడులు తగ్గి అధిక దిగుబడులు వస్తాయన్నారు. రసాయన ఎరువులతో పండించిన పంటలు ఆరోగ్యానికి హాని కలిగిస్తాయని, సేంద్రియ సాగుతో వచ్చే దిగుబడులు ఎంతో మేలు చేస్తాయన్నారు.

గ్రామంలోని 25 మంది రైతులను ఎంపిక చేసి, సేంద్రియ సాగు విధానంపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఏఈవో సాయికృష్ణ, రైతులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల విద్యార్థులకు వైద్యపరీక్షలు

కుంటాల: మండలంలోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. రాష్ట్రీయ స్వాస్థిక్ యోజక కార్యక్రమంలో భాగంగా 500 మంది విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు శ్రీకాంత్, స్వప్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రసాద్ తదితరులున్నారు. అలాగే ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులను ప్రిన్సిపల్ శ్రీనివాస్‌ప్రసాద్ అందజేశారు. 300 మంది విద్యార్థులకు దుస్తులను అందజేయడం జరిగిందని చెప్పారు.

ల్యాబ్ మంజూరు

మండల కేంద్రం కుంటాల ఆదర్శ పాఠశాలకు నూతనంగా ల్యాబ్ మంజూరైనట్లు ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రసాద్ తెలిపారు. అటల్ టింకరింగ్ పథకంలో భాగంగా రాష్ట్రంలో 102 ఆదర్శ పాఠశాలలుండగా, 13 ల్యాబ్‌లు మంజూరయ్యాయని, అందులో కుంటాల ఆదర్శ పాఠశాల కూడా ఉందన్నారు. ల్యాబ్ ప్రారంభమైతే విద్యార్థులకు మరిన్ని సేవలందించవచ్చన్నారు.

'అమరవీరుల స్ఫూర్తి యాత్రను అడ్డుకోవడం అప్రజాస్వామికం'

భైంసా: తెలంగాణ రాష్ట్ర సర్కార్ అమరవీరుల స్ఫూర్తియాత్రను అడ్డుకోవడం అప్రజాస్వామికమని టీజేఏసీ నిర్మల్ జిల్లా కన్వీనర్ డా.రామకృష్ణాగౌడ్, టీవీవీ జిల్లా ప్రతినిధి చాకేటి లస్మన్న, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా ప్రతినిధి జే.రాజులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. టీజేఏసీ రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ కోదండరాం నేతృత్వంలో కొనసాగుతున్న అమరవీరుల స్ఫూర్తియాత్రను నిరోధించాలని రాష్ట్ర సర్కార్ అప్రజాస్వామిక విధానాలతో వ్యవహరిస్తుందన్నారు. హైదరాబాద్ నుంచి ప్రారంభమైన యాత్ర బస్వాపూర్‌కు చేరుకోగానే అక్కడి పోలీసులు ప్రొఫెసర్ కోదండరాంను అరెస్టు చేయడం, కామారెడ్డి జిల్లా కేంద్రంలో యాత్ర కార్యక్రమ సభాస్థలి వద్ద ఏర్పాటుచేసిన టెంట్లను పోలీసులు కూల్చివేయడం జరిగిందన్నారు. పోలీసులు, ప్రభుత్వం అనుసరిస్తున్న దుశ్చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన భావస్వేచ్ఛను కాలరాస్తూ తెలంగాణ వచ్చేందుకు ప్రధాన కారకులైన అమరవీరులను స్మరిస్తూ చేపట్టిన యాత్రను అడ్డుకోవడం రాష్ట్ర ప్రభుత్వ నియంతృత్వ పోకడ, ధోరణిలకు అద్దంగా నిలుస్తున్నాయన్నారు. శాంతియుత విధానాలతో ప్రభుత్వ కార్యక్రమాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహిస్తున్న స్ఫూర్తియాత్రను తెలంగాణ సర్కార్ అడ్డుకోవడం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వారసత్వాన్ని గుర్తు చేస్తుందన్నారు. నిధులు, నీళ్లు, ఉద్యోగాలు, ప్రజాస్వామిక ఆకాంక్షలతో సాగిన ఉద్యమం తెలంగాణ రాష్ట్ర వచ్చాక జరుగుతున్న కార్యక్రమాల నేపథ్యంలో కనీస హక్కులు కూడా అమలు కాని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న యాత్రను నిరోధించడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. తెలంగాణ సర్కార్ ఇకనైనా ప్రజాస్వామిక హక్కులను కాపాడాలని, నియంతృత్వ ధోరణి విధానాలను విడనాడాలని, లేకుంటే తెలంగాణ సమాజం తగు రీతిలో గుణపాఠం చెబుతుందని వెల్లడించారు.

ఇంటర్వ్యూ

సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు



.ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్, బైంసా

ఆంధ్రజ్యోతి: పట్టణంలోని సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

కమిషనర్: సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నాం. ప్రాధాన్యతాపరంగా సమస్యలను పరిష్కరిస్తున్నాం. ప్రజలనుంచి వచ్చిన సమస్యల దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం. వీధిలైట్ల సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం. అవసరమైన ప్రాంతాల్లో అంతర్గత రోడ్లు, మురుగు కాల్వలకు మరమ్మతులు నిర్వహించి పరిస్థితిని మెరుగుపరిచాం.

ఆంధ్రజ్యోతి: పారదర్శక ప్రగతికి ఏ విధంగా చర్యలు తీసుకుంటున్నారు.?

కమిషనర్: అధునిక సాంకేతిక పద్ధతుల ద్వారా పాలనా తీరులో పారదర్శక విధానాలను ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రగతి బాటలు వేసేందుకు జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టం (జీఐఎస్)ను అమల్లోకి తీసుకువస్తున్నాం. ఆదాయ మార్గాల పెంపునకు ఆస్తుల రీ అసెస్‌మెంట్ కోసం సర్వే నిర్వహించాం.

ఆంధ్రజ్యోతి: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పరిస్థితి ఏమిటి?

కమిషనర్: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచాం. పన్నుల వసూళ్లలో జిల్లాను అగ్రస్థానంలో నిలిపాం. అలాగే స్వచ్ఛభారత్‌లో మా ఆశించిన ఫలితాన్ని సాధిస్తున్నాం.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృందకార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారు కీలక పదవులు అందుకుంటారు. కీలక పత్రాలు అందుకుంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్టు23): కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.

మకరరాశి:(డిసెంబర్22-జనవరి21): గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.

మీనరాశి:(ఫిబ్రవరి19-మార్చి20): ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలి

● ఊట్నూర్‌లో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలి ● గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇంథల్ రాథోడ్

దండేపల్లి: గిరిజనులకు రాష్ట్రంలో 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇంథల్ రాథోడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం దండేపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు 12 శాతం వరకు రిజర్వేషన్ పెంచుతామని సీఎం హామీ ఇచ్చి ఇప్పటి వరకు రిజర్వేషన్ పెంచలేదన్నారు. గిరిజనులను టీఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తోందన్నారు. గిరిజనులకు రిజర్వేషన్ శాతాను పెంచిన తర్వాతనే ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం గతంలో ఆదిలాబాద్ జిల్లా కాకుండా వరంగల్‌కు గిరిజన విశ్వవిద్యాలయం తరలించడం భావ్యంకాదన్నారు. వెంటనే ఊట్నూర్‌కు గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. గిరిజన సంక్షేమ గురుకుల, ఆశ్రమ వసతి గృహాల విద్యార్థులకు మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యాహక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాల, కళాశాలలో ఫీజ్ నియంత్రణ చట్టంను ప్రభుత్వం అమలు చేసి కట్టడి చేయాలన్నారు. గిరిజనుల సమస్యలను, గిరిజన విద్యార్థి సమస్యలను పట్టించుకోకపోతే రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పక తప్పదన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు దేవేందర్‌నాయక్, మహేష్‌నాయక్, తిరుపతి, వెంకటేష్, చంద్రశేఖర్‌నాయక్, రాహుల్, రమేష్, గణేష్, నవీన్, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.



దండేపల్లిలో మాట్లాడుతున్న ఇంథల్ రాథోడ్

గుణాత్మక విద్యను అందించాలి

● డీఈవో రవికాంత్‌రావు

కోటపల్లి: పాఠశాలల్లో విద్యార్థులకు ఉపాధ్యాయులు గుణాత్మక విద్యను అందించాలని జిల్లా విద్యాధికారి రవికాంత్‌రావు అన్నారు. శుక్రవారం కోటపల్లిలోని ఉన్నత పాఠశాల, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల కనీస సామర్థ్యాలను ఆయన పరిశీలించారు. ప్రస్తుతం అమలవుతున్న త్రీ ఆర్‌ఎస్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అన్ని పాఠశాలల్లోని అందరు ఉపాధ్యాయులు ఇందులో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో జగన్, పాఠశాలల హెచ్‌ఎంఎస్‌లు వెంకటేశ్వర్‌రావు, వసంత పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో రవికాంత్

ఉత్తమ రైతులకు సన్మానం

జన్నారం: మండలంలోని ఉత్తమ రైతులకు ఎస్‌బీఐ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎస్‌బీఐ బ్యాంకులో మేనేజర్ జయప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రతీ సంవత్సరం పంట రుణాలు తీసుకుంటూ కట్టే వారిని గుర్తించి సన్మానిస్తున్నామని పేర్కొన్నారు.

అదేవిధంగా బ్యాంకు ద్వారా ఎంతో మంది రైతాంగానికి రుణాలు అందించి సేవలందిస్తున్నామని తెలిపారు. ప్రతీ రైతు రుణాలు పొంది అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి'

నస్పూర్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ నిరంతరం కృషి చేస్తుందని యూనియన్ జిల్లా అధ్యక్షుడు తిరుమల రెడ్డి ఇన్నారెడ్డి పేర్కొన్నారు. నస్పూర్ మండల పీఆర్‌టీయూ కార్యనిర్వాహక వర్గ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఏకీకృత సర్వీస్ నిబంధనలు అమలు చేయించి అర్హత గల ప్రతీ ఉపాధ్యాయునికి పదోన్నతులను ఇప్పించుటకు యూనియన్ కృషి చేస్తుందన్నారు. పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పలు తీర్మాణాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఏకీకృత సర్వీస్ నిబంధనలను రాష్ట్రపతి ఆమోదాన్ని తీసుకువచ్చిన ప్రభుత్వానికి, రాష్ట్ర సంఘానికి ధన్యవాదాలు తెలిపారు. నూతన పీఆర్‌సీని ప్రభుత్వం వెంటనే కార్యాచరణ ప్రారంభించాలని, సీపీఎస్ రద్దు కోసం పోరాటాన్ని తీవ్రతరం చేయాలని తీర్మానించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయుటకు కనీస వసతుల కల్పన వెంటనే పూర్తి చేయాలన్నారు. విద్యాశాఖను నాన్ వెకేస్ట్ డిపార్ట్‌మెంట్‌లుగా పరిగణించి విద్యాసంవత్సరం మధ్యలో ఇచ్చే శిక్షణ తరగతులన్నింటిని వేసవి సెలవుల్లో నిర్వహించాలనే తీర్మాణాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సమావేశానికి నస్పూర్ మండల అధ్యక్షులు రాసపల్లి రవి అధ్యక్షత వహించగా రాష్ట్ర బాధ్యులు భారతీ, ఎస్ రవికాంత్, రాజేషంగౌడ్, రాజయ్య, రాజన్న, కిరణ్, మల్లిఖార్జున్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఇన్నారెడ్డి

18న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

మంచిర్యాల టౌన్: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం ఈ నెల 18న ఆదిలాబాద్‌లోని ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా పరిషత్ కార్యాలయ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి జితేందర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శోభా సత్యనారాయణగౌడ్ అధ్యక్షతన ఉదయం 10. 30 గంటలకు సమావేశం ఏర్పాటు చేస్తుండగా రాష్ట్ర మంత్రులు జోగు రామన్న, అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డితోపాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, జడ్పీటీసీ సభ్యులు, మండల ప్రజా పరిషత్‌ల అధ్యక్షులు సకాలంలో హాజరుకానున్నట్లు తెలిపారు. ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలకు చెందిన అధికారులు, తమ శాఖల సమాచారంతో రావాలన్నారు.

తైక్వాండో పోటీల్లో మంచిర్యాల జిల్లా విద్యార్థుల ప్రతిభ

బెల్లంపల్లి టౌన్: ఈ నెల 3వ తేదీ నుంచి 6వ తేదీ వరకు ఢిల్లీ రాష్ట్రంలోని ఆగ్రాలో గల ఎన్జీ అంబ్రోస్ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన జాతీయ తైక్వాండో పోటీల్లో పాల్గొన్న మంచిర్యాల జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి బ్రాంజ్ మెడల్ సాధించినట్లు జిల్లా తైక్వాండో టెక్నికల్ కమిటీ చైర్మన్ మాస్టర్ జిల్లపల్లి వెంకటస్వామి బెల్లంపల్లిలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామానికి చెందిన లక్కీ శ్రీ గణేష్, మంచిర్యాల పట్టణానికి చెందిన ఎం సుజిత్‌లు ఈ పోటీల్లో పాల్గొని తెలంగాణ రాష్ట్రానికి రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించారని, ఇది ఎంతో గర్వకారణం అన్నారు. జిల్లా తైక్వాండో అసోసియేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే జీ అరవిందరెడ్డి, కార్యదర్శి పీ రఘునాథరెడ్డిల సహకారంతో ఈ ఇద్దరు విద్యార్థులు పోటీల్లో పాల్గొని బ్రాంజ్ మెడల్ సాధించారని తెలిపారు.



తైక్వాండో పోటీల్లో గెలుపొందిన శ్రీగణేష్, సుజిత్‌లు

ఇక్రిశాట్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం

● ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో ఆర్వీ కర్ణన్



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ప్రాజెక్టు అధికారి ఆర్వీ కర్ణన్

ఉట్నూర్: మండలంలోని 16 గ్రామ పంచాయతీల పరిధి 150 అంగన్‌వాడీ కేంద్రాలు, 80 మినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అంతర్జాతీయ ఆహార పరిశోధనా సంస్థ (ఇక్రిశాట్) ఆధ్వర్యంలో తయారుచేయనున్న పౌష్టికాహారాన్ని ప్రయోగాత్మకంగా అందించనున్నట్టు మంచిర్యాల కలెక్టర్, ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో ఆర్వీ కర్ణన్ అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో అంగన్‌వాడీ టీచర్లు, ఐకేపీ సిబ్బందితో శుక్రవారం సమావేశమై మాట్లాడుతూ, ఇక్రిశాట్ సూచన మేరకు తయారుచేయబడిన బిస్కెట్లు, ఉప్మా తదితరాలను అందిస్తామన్నారు. వీటిని ఉపయోగిస్తే రక్తహీనతతో బాధపడుతున్న వారిలో హిమోగ్లోబిన్ పెరుగుతుందని, దీనిని ఉదయం పూట అందజేయాలన్నారు. గిరిజన ప్రాంతాల మహిళల్లో రక్తహీనత, అలాగే పిల్లల్లో బరువు సమస్య ఎక్కువగానుందన్నారు. పౌష్టికాహారం అందించే ముందు పిల్లలు, మహిళల వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. వారు తీసుకుంటున్న తీరు, న్యూట్రిషన్ బిస్కెట్లు తీసుకోకముందు వారి స్థితి, ఎత్తు, బరువు, హిమోగ్లోబిన్ శాతం నమోదుచేసుకోవాలన్నారు. ఈ పథకాన్ని ప్రయోగాత్మకంగా ఉట్నూర్ మండలంలో చేపడుతున్నట్టు చెప్పారు.

కుమ్రం భీం మ్యూజియంలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

కుమ్రం భీం జిల్లా జోడేఘాట్‌లోని కుమ్రం భీం మ్యూజియంలో క్యూరేటర్, వాచ్‌మెన్ కం ఆఫీస్ సబార్డినేట్, స్వీపర్ ఉద్యోగాలకు సంబంధించి ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో ఆర్వీ కర్ణన్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. స్థానిక కుమ్రం భీం ప్రాంగణంలోని పీఎంఆర్సీ సమావేశ మందిరంలో వీరికి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆధ్వర్యంలో డీడీ పోశం, డీటీడీవో కృష్ణానాయక్, ఏపీవో (జనరల్) నాగోరావు, ఎటీడబ్ల్యూఏసీ చైర్మన్ కనక లకెరావు, క్యూరేటర్ సత్యనారాయణ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇదిలా ఉండగా 2016లో ప్రభుత్వం మంజూరుచేసిన హెల్త్ అసిస్టెంట్ (పురుషులు) ఉద్యోగాల కోసం 27 పోస్టులకు ఇంటర్వ్యూలు డీఎంహెచ్‌వో డాక్టర్ చందు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏడీఎంహెచ్‌వో డాక్టర్ బాలు, డీఎంవో రవి కుమార్, డీడీఎంహెచ్‌వో డాక్టర్ వసంత్‌రావు, డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, డాక్టర్ సైకత్‌దత్తా మజుందార్, డాక్టర్ అర్వాజీ, సైంటిఫిక్ ఆఫీసర్ ప్రియాంక, అగ్రి బిజినెస్ సీడ్ ఆఫీసర్ హర్షవర్ధన్‌మానే, సంతోష్, ఏపీడీ రామకృష్ణ, ఏరియా కోఆర్డినేటర్ మల్లేష్, సీడీపీవో ఉమ, సూపర్‌వైజర్లు ధనలక్ష్మి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీ డాన్..!

● రోజు రోజుకూ పెరిగిపోతున్న అరాచకాలు
● అమాయకుల భూములపై కన్ను.. ఆపై కబ్జా..
● ప్రశ్నిస్తే బెదిరింపులు.. వినకుంటే దాడులు..

(ఆంధ్రజ్యోతి, ఆదిలాబాద్)

నయీం భూకబ్జాలు, అరాచకాలను మరిచిపోకముందే అదే స్థాయిలో జిల్లాకు చెందిన అధికార పార్టీ నేత చోటా డాన్‌గా చలామణీ అవుతున్నాడు. అంత స్థాయిలో కాకపోయినా తన సామ్రాజ్యాన్ని మెల్లమెల్లగా విస్తరిస్తూ రూ.కోట్లకు పడుగెత్తుతున్నాడు. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు ఆయన కన్నేసి, కబ్జా చేసేస్తున్నాడు. అది ప్రైవేట్ భూమి అయినా, ప్రభుత్వ భూమి అయినా ఆయన వశం కావాల్సిందే. చెప్పిన ధరకు ఆయనకు అమ్మాల్సిందే. కాదు.. కూడదు.. అంత తక్కువ ధరకు భూములు ఇవ్వలేమంటే బెదిరింపులతో మొదలై దాడులకు సైతం వెనుకాడడంలేదు. ఇలాంటి విషయాల్లో తరచూ ఆయన అనుచరులు దాడులకు దిగడం పరిపాటిగా మారుతోంది. అధికారులకు చెప్పుకుందామంటే అక్కడ ఆయన చెప్పిందే లెక్కగా మారుతుంది. పోలీసులకు తమ గోడును వినిపించుకుందామంటే వారు సైతం ఆయనకే వత్తాసు పలకడం గమనార్హం. గ్రామస్థాయి నేతగా చలామణీ అవుతున్న ఆయన ఆరాచకాలు ఒక్కొక్కటిగా బయటపడడంతో పోలీసులు కేసులు నమోదు చేయక తప్పడం లేదు.

● 24 గంటలూ అదే పని..

తాను చేస్తున్న ఆరాచకాలకు అడ్డూ, అదుపూ లేకుండాపోతుంది. 24గంటలూ తన అనుచరులతో కలిసి అదే పనిగా పెట్టుకుంటున్నాడు. ఏ క్షణమైనా ప్రత్యర్థులు ఎదురు తిరిగితే దాడులు జరిపేందుకు వెనుకాడడం లేదు. నిరంతరం తన కోసం పనిచేసేందుకు ఓ ప్రత్యేక ముఠాను ఏర్పాటుచేసుకున్నాడు. వారిలో కొందరికి ద్విచక్ర వాహనాలను కూడా సమకూర్చినట్లు తెలుస్తోంది. గొడవ జరిగిన క్షణంలోనే వారు సంఘటనా స్థలంలో వాలిపోయే విధంగా అన్ని ఏర్పాట్లను చేసుకున్నాడు. గతంలో జరిగిన సంఘటనతో తనకు ముప్పుందని భావించే ఇలా ప్రత్యేకంగా ముఠాను పెంచి పోషిస్తున్నట్లు చెబుతున్నారు. ఇటీవల ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి, మద్యం మత్తులో ఓ గ్రామానికి ప్రచారానికి వెళ్లగా, అక్కడి గిరిజనులు దాడికి దిగడంతో పరారైనట్లు తెలిసింది. ఈ దాడి అనంతరం మరింత జాగ్రత్త తీసుకుంటూ ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది.

● కీలక నేత అండదండలు..

తాను చేస్తున్న ఆరాచకాలకు అధికార పార్టీలో జిల్లాకు చెందిన ఓ కీలక నేత అండదండలు పుష్కళంగానే ఉన్నాయి. పోలీసులను సైతం మచ్చిక చేసుకుని తన దందాలకు అడ్డురాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. గతంలో ఓ వ్యక్తిపై పోలీసు స్టేషన్‌లోనే సీఐ ముందు దాడికి దిగాడంటే ఆయనకు పోలీసుల అండదండలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థమవుతుంది. తరచూ కొందరు కిందిస్థాయి పోలీసులు అధికారులతో విందులు చేసుకుంటూ, వారిని మచ్చిక చేసుకోవడం ఆయనకు పరిపాటి. అలాగే సొంత పార్టీ నాయకులపై సైతం బెదిరింపులకు వెనుకాడడం లేదని తెలుస్తోంది. ఆయన తీరుపై అధికార పార్టీలోనే కొందరు నేతలు అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆయనతో పార్టీకి నష్టమని ఇటీవల కేసీఆర్ నిర్వహించిన సర్వేలో తేలిందని, ఆయనను పక్కన పెట్టాలని ముఖ్య ప్రజా ప్రతినిధి దృష్టికి కొందరు తీసుకువెళ్లినా ఫలితం లేకపోవడంతో అధికార పార్టీ నేతలంతా గమ్మున ఉంటున్నారు.

● ఖాళీ స్థలం కనిపిస్తే ఖతమే...

తన ఇలాకాలోనే కాకుండా, చుట్టుపక్కల విలువైన స్థలాలు కనిపిస్తే చాలు, దాన్ని ఎలాగైనా లాగేసుకునేందుకు ప్లాన్ చేసేస్తాడు. ప్రత్యర్థులు తనకంటే బలమైనవారైతేనే తప్పా ఆ భూములను వదలడు. గడిచిన ఐదేళ్ల నుంచి భూ ఆక్రమణ పర్వానికి బీజం వేస్తున్నాడు. మొదట సన్న బియ్యం బస్తాల్లో దొడ్డువి నింపి అక్రమ దందా చేస్తూ, అనంతరం కలప స్మగ్లర్‌గా అవతారమెత్తాడు. అడ్డూ, అదుపూ లేకపోవడంతో భూ సెటిల్మెంట్లకు తెరలేపాడు. ఇందుకోసం కొందరు పోకిరీలతో కలిసి ప్రత్యేక ముఠాను తయారుచేసుకున్నాడు. వివాదాస్పద భూముల వ్యవహారాల్లో తలదూరుస్తూ అందినంత వెనుకేసుకోవడం అలవాటుగా మారిపోయింది. నాలుగేళ్ల కిందట విమానాశ్రయ సమీపంలో ఓ విలువైన స్థలాన్ని నకిలీ పత్రాలతో కబ్జా చేశాడన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. తీరా బాధితులు రూ.25 లక్షలు ముట్టచెప్పడంతో పక్కకు తప్పుకున్నట్లు తెలిసింది. సర్వే నెంబర్ 68లోనూ దాదాపు కోటి రూపాయలకు పైగా విలువైన ప్లాట్లను కబ్జా చేసి, దొంగపత్రాలను సృష్టించి తన వశం చేసుకు న్నట్లు సంబంధిత అధికారులే పేర్కొనడం విశేషం. జిల్లా కేంద్రానికి ఆనుకుని ఉన్న అ త్యంత విలువైన పంచాయతీ పరిధిలో దాదాపు పదిహేను కోట్ల రూపాయలకు పైగానే విలువైన ప్రభుత్వ భూములను ఆధీనంలోకి తీసుకున్నట్లు జోరుగా ప్రచారం సాగుతుంది. అధికారులను నయానో, భయానో లొంగదీసుకుని, అధికారిక పత్రాలను తయారుచేయడంలో ఆయన సిద్ధహస్తుడిగా పేరుపొందాడు. తాను నివసించే గ్రామంలోనే ఎన్నో స్థలాలకు ఎసరు పెట్టినట్లు పలువురు పేర్కొంటున్నారు. అలాగే సర్వే నెంబర్ 170లో ఇచ్చిన ప్లాట్లలో ఖాళీగా ఉన్న వాటిని నకిలీ పత్రాలతో వశం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో పలుమార్లు గొడవలకు సైతం దారితీసింది. టీచర్స్ కాలనీ సమీపంలో ఆరేళ్లుగా వివాదాస్పదంగా ఉన్న మూడు కోట్ల రూపాయల విలువైన ప్రైవేట్ స్థలానికి పట్టా సృష్టించడంతో బాధితులు కోర్టును ఆశ్రయించారు. ఇలా చెప్పుకుంటే ఆయన అవినీతి అక్రమాలకు అడ్డూ, అదుపూ లేకుండా పోతుంది. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు, పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరించడంతో ఆయన ఆరాచకాలకు అడ్డుకట్టపడడం లేదని ఆరోపిస్తున్నారు.

పథకాలకు కొదువలేదు .. ప్రచారానికి చోటు లేదు..

● కార్మికులకు అందని ఫలాలు
● 62వేలమంది బీడీ కార్మికులు
● 13వేల మంది భవన కార్మికులు
● అవగాహన కల్పిస్తున్న అధికారులు



ప్రమాదపుటంచులో భవన నిర్మాణం చేస్తున్న కార్మికులు

(ఆంధ్రజ్యోతి, నిర్మల్)

కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని ప్రకటిస్తున్నప్పటికీ, వారికి ఆయా పథకాలపై ప్రచారం జరగకపోవడంతో అవగాహన లోపిస్తుంది. తద్వారా ప్రభుత్వ పథకాలు అర్హత ఉన్నప్పటికీ కార్మికులకు అందని ద్రాక్షలానే మిగిలిపోతున్నాయి. నిర్మల్ జిల్లాలో ముథోల్, ఖానాపూర్ నియోజకవర్గంలోని పలు మండలాలతోపాటు నిర్మల్ నియోజకవర్గంలో సుమారు 62వేల మంది బీడీ కార్మికులు పీఎఫ్ ఖాతాలు కలిగి ఉన్నారు. వీరు కాకుండా ఇతర రంగాల్లో కూడా పనిచేసే కార్మికులు కార్మికశాఖ కార్యాలయంలో నమోదయ్యారు. 2014 ఫిబ్రవరి నాటికి పీఎఫ్ కలిగిన ప్రతీఒక్కరికి బీడీ పింఛన్లు అందజేస్తామని ప్రకటించింది. బీడీ కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిఫ్‌లు, వారి కుటుంబాలకు వైద్య, విద్యా సౌకర్యాలు అందించేందుకు ప్రత్యేకంగా నిధులు కేటాయించింది. అయినప్పటికీ బీడీ కార్మికులకు ఈ పథకాలపై అవగాహన కొరవడింది. ప్రభుత్వ ఎన్ని పథకాలు కార్మికుల కోసం అమలు చేసినప్పటికీ తగు ప్రచారం కల్పించకపోవడంతో వారి జీవితాలు ఎదుగుబోదుగూ లేకుండా పోతున్నాయి.

62వేల బీడీ కార్మికులు.. 13వేలు భవన కార్మికుల నమోదు...

నిర్మల్ జిల్లాలో ఇప్పటివరకు 62వేల బీడీ కార్మికులు కార్మిక శాఖ అధికారి కార్యాలయంలో రిజిస్టర్ కాగా, 13వేల మంది భవన నిర్మాణం రంగంలోని కార్మికులున్నారు. మరో ఆరు వేల మంది భవన నిర్మాణ కార్మికులు రిజిస్టర్ కావాల్సి ఉంది. డబుల్ బెడ్ రూంలకు పీఎఫ్ ఖాతా కలిగి ఉన్నారు. వారు డబుల్ బెడ్‌రూంలకు అర్హులు కాగా, పింఛన్లు కూడా ప్రభుత్వం నుంచి పొందుతున్నారు.

భవన నిర్మాణ కార్మికులకు అనేక పథకాలు

భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కూలీలు, ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, ఇతర పనులు చేసే వారికి లబ్ధి చేకూర్చే విధంగా అనేక పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. వివాహ కానుకగా వారి కుమార్తెల వివాహానికి ఒక్కొక్కరికీ రూ.30వేలు కానుకగా ఇవ్వనుంది. ప్రసూతి సాయం రెండు కాన్పుల వరకు రూ.30వేలు చెల్లిస్తుండగా, ప్రమాదవశాత్తు అంగవైకల్యం పొందినవారికి రూ.5 లక్షల నుంచి ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుంది. సహజ మరణం పొందితే అరవై వేల రూపాయలు, అంత్యక్రియల నిమిత్తం ముప్పైవేల రూపాయలను అందించనుంది. ప్రమాదంలో మృతిచెందినట్లయితే స్వస్థలానికి అంబులెన్స్ ద్వారా పంపించేందుకు కిలోమీటర్‌కు ఇరవై రూపాయల వంతున చెల్లించనుంది. తాత్కాలిక సాయం ముప్పై వేల రూపాయల వరకు కార్మిక శాఖ చెల్లిస్తోంది. లబ్ధిదారులుగా నమోదు చేసుకోనివారికి కూడా పదివేల నుంచి యాభై వేల రూపాయల వరకు ఆర్థిక సాయం చేయనుంది.

పథకాలపై కార్మికులకు అవగాహన..



ప్రభుత్వం ద్వారా అందించే పథకాల ద్వారా లబ్ధి పొందాలని కార్మికులను చైతన్యం చేస్తూ, వారికి అవగాహన కల్పిస్తున్నాం. భవన నిర్మాణ రంగంలోని కార్మికులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి. సంవత్సరంలో 90 రోజులకు తక్కువ కాకుండా నిర్మాణ రంగంలో పనిచేసి ఉండాలి. ఆధార్‌కార్డు, వయస్సు ధ్రువీకరణ పత్రం, రెండు పాస్ ఫోటోలతో దరఖాస్తు చేయాలి. నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు వారి జీతం నుంచి ఈ మొత్తాన్ని మినహాయించి చెల్లించేందుకు యజమాని అంగీకరిస్తున్నట్లు పత్రం సమర్పించాలి. ప్రతి కార్మికునికీ గుర్తింపు కార్డు అందజేస్తాం.

- ముత్యంరెడ్డి, కార్మిక శాఖ అధికారి

బీడీ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలుచేయాలి



అనేకమందికి ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నందున డబుల్ బెడ్‌రూం మంజూరుచేయాలి. పిల్లలకు నాణ్యమైన విద్యనందించాలి. కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు జిల్లా కేంద్రంలో అన్ని సౌకర్యాలతో ఈఎస్ఐ ఆసుపత్రిని నిర్మించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలి.

- మదిరె పుష్ప, బీడీ కార్మికురాలు

పథకాలపై అవగాహన లేదు



భవన నిర్మాణ కార్మికులకు లభించే పథకాలపై అవగాహన లేదు. తాము సంవత్సరానికొకసారి అగ్రిమెంట్ చేసుకుంటాం. చట్టం ద్వారా లబ్ధి పొందేందుకు దరఖాస్తు చేసుకుంటాం. తరచూ ప్రమాదాలు సంభవిస్తుంటాయి. దీంతో ప్రయోజనం కలుగుతుంది.

- బ్రహ్మారెడ్డి, కార్మికుడు

స్వామి కార్యం.. స్వాహా పర్వం

- బాసర ఆలయంలో భక్తుల కానుకలు పక్కదారి
- నామమాత్రంగా హుండీలు
- ఆలయ ఆదాయానికి యేటా రూ.కోట్లలో గండి



బాసర సరస్వతీదేవి దేవాలయం



అమ్మవారి ఆలయంలో తమ పిల్లలకు అక్షరశ్రీకార పూజ జరిపిస్తున్న భక్తులు



ఉత్సవ విగ్రహానికి ఇరువైపులా భక్తులు సమర్పించిన కానుకలు (ఫైల్)

బాసర: చిన్నారుల అక్షర శ్రీకారం అనేది ఎవరింట్లోనైనా ఒక వేడుక. అలాంటి కార్యక్రమాన్ని సాక్షాత్తూ చదువుల తల్లి సరస్వతీ దేవి సన్నిధిలో జరిపించుకునేందుకు ఎక్కడెక్కడి నుంచో బాసరకు తరలివస్తారు. సరస్వతీ అమ్మవారి ఒడిలో తమ పిల్లలకు అక్షర శ్రీకార పూజ జరిపిస్తుంటారు. తన బిడ్డకు జ్ఞానాన్ని ప్రసాదించి, బంగారు భవిష్యత్తును ఇవ్వాలని ఆ దేవిని వేడుకుంటారు. ఈ సంతోష వేళ అమ్మవారికి తమకు తోచిన కానుకలు సమర్పించి మొక్కులు చెల్లిస్తారు. అయితే భక్తులు సమర్పించిన ఈ కానుకలు అమ్మవారికి చెందడం లేదు. చిన్నారులతో ఓనమాలు దిద్దించిన పండితులు అదే చేతులతో ఆ కానుకలను మాయం చేస్తున్నారు. యేటా కోట్ల రూపాయలు పక్కదారి పడుతున్నాయి. ఆలయంలో హుండీలున్నప్పటికీ అవి నామమాత్రంగా మిగులుతున్నాయి. ఇదంతా అధికారులకు తెలిసినా వారికీ కానుకల్లో వాటాలుండడంతో చర్యలు ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. సాక్షాత్తు అమ్మవారి సాక్షిగా ప్రతీరోజు లక్షల రూపాయలు ఇలా పక్కదారి పడుతున్నాయి. ఫలితంగా అభివృద్ధి చెందాల్సిన ఆలయం వద్ద భక్తులకు కనీస వసతులు కరువవుతున్నాయి.

● నిబంధనలు కాగితాలకే పరిమితం

ఆలయ పండితులకు ప్రభుత్వం నెలకు వేలల్లో వేతనాలు చెల్లిస్తుంది. నిబంధన ప్రకారం ఆలయంలో భక్తులు సమర్పించిన కానుకలను వారు స్వీకరించరాదు. కేవలం సరస్వతీ మాత దీక్ష స్వీకరించిన భక్తులకు దీక్షా ప్రసాదం పెట్టే పండిత కుటుంబాలు ఓడిబియ్యంలో కొంత మొత్తాన్ని తీసుకువెళ్లే నిబంధనలున్నాయి. ఇవన్నీ కాదని దీనిని ఆసరాగా చేసుకుని ఆ బియ్యంతోపాటు అమ్మవారికి భక్తులు సమర్పించిన విలువైన కానుకలు, చీరలు, ఇతర వాటిని తీసుకువెళ్తున్నారు. గతంలో ఇలా తరలిస్తుండగా ఆలయ పండితులను స్థానికులు పట్టుకున్న ఘటనలున్నాయి. ఇక అక్షర శ్రీకార సమయంలో భక్తుల కానుకలు పండితులు చాకచక్యంగా నొక్కేస్తున్నారు. పండితులు తమ వ్యవహార శైలితో హుండీలోకి వెళ్లే కానుకలు భక్తుల నుంచి మళ్లించుకుంటున్నారనే విమర్శలున్నాయి. చివరకు భక్తులు అమ్మవారికి నైవేద్యంగా సమర్పించిన పండ్లు, ఫలాలు, మిఠాయిలను కూడా వదలకుండా పండితులు తీసుకువెళ్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం 'హుండీలోనే కానుకలు వేయండి' అన్న బోర్డులను ఆలయ ప్రాంగణంలో తగిలించి చేతులు దులుపుకుంటున్నారు.

● ఆలయంలో అంతా అర్చక రాజ్యం

ఆలయంలో అధికారులకు సమాంతరంగా పండితులు వ్యవస్థను నడుపుతున్నారు. తాము చెప్పిందే వేదమన్నట్లు వారి కనుసన్నల్లోనే అన్నీ కొనసాగుతున్నాయి. ఆలయంలో 22 మంది అర్చకులు వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. వీరిలో ముఖ్యంగా పన్నెండుమంది రెండు షిఫ్టుల్లో అక్షర శ్రీకార మండపాల్లో విధులు నిర్వహిస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉంది. ఆలయంలో ఇంకా రద్దయిన వంశపారంపర్య విధానమే కొనసాగుతుంది. గతంలో స్థానిక బ్రాహ్మణ కుటుంబాలు కొన్ని రోజులు వంతులవారీగా విభజించుకుని ఆలయంలో పూజలు నిర్వహించేవారు. అప్పుడు ప్రభుత్వంనుంచి వేతనాల్లేవు. అలా విధులు నిర్వర్తించి భక్తుల నుంచి వచ్చే కానుకలను స్వీకరించేవారు. కానీ ఆలయం దేవాదాయ శాఖ పరిధిలోకి వచ్చిన తరువాత అప్పటి అర్చక కుటుంబసభ్యులను ఉద్యోగులుగా నియమించి, వేలల్లో వేతనాలు చెల్లిస్తోంది. యేళ్లు గడిచినా ఇంకా ఆలయంలో రద్దయిన పద్ధతే కొనసాగుతుంది. ఈ ప్రకారం అమ్మవారి ప్రధానాలయంలో పండితులు వంతులవారీగా విధులు నిర్వహిస్తున్నారు. అక్కడ విధులు నిర్వహించేవారు ప్లేట్ కలెక్షన్ రూపంలో ప్రతీరోజు భారీ స్థాయిలో భక్తులనుంచి నగదు కానుకలు స్వీకరిస్తున్నారు. దీనిపై గ్రామస్థులు పలుమార్లు ఫిర్యాదులిచ్చి, ఆందోళనలు చేసినా మార్పు రావడం లేదు.

● ఆలయ ఆదాయానికి రూ.కోట్లలో గండి

అమ్మవారికి చెందకుండా పక్కదారి పడుతున్న భక్తుల కానుకలు భారీగానే ఉంటున్నాయి. హుండీల ద్వారా ఆలయానికి ప్రతి యేడాదీ మూడున్నర కోట్ల వరకు ఆదాయం సమకూరుతుంది. పక్కదారి పట్టే కానుకలను కట్టడి చేస్తే మరింత ఆదాయం రెట్టింపవుతుందనేది స్థానికుల వాదన. కానుకలను పక్కదారి పట్టించేవారి ఆస్తులను పరిశీలిస్తే ఈ విషయం ఇట్టే అర్థమవుతుంది. ప్రస్తుతం ఆలయ హుండీ ఆదాయం అంతంత మాత్రంగానే ఉండడంతో దేవస్థానం భక్తులకు కనీస వసతి సౌకర్యాలను కల్పించలేకపోతుంది. ఉత్సవాలు, రద్దీ దినాల్లో భక్తులు వసతుల లేమితో తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు.

వంశపారంపర్య విధానాన్ని రద్దుచేయాలి



ప్రభుత్వం రద్దుచేసిన వంశపారంపర్య విధానం ఇంకా బాసర ఆలయంలో కొనసాగుతుంది. ఈ విషయమై ఆలయ అధికారులకు పలుమార్లు విన్నవించినా కానీ చర్యలు తీసుకోవడం లేదు. ఆ విధానాన్ని వెంటనే రద్దుచేసి అధికారులే అర్చకులకు విధులను నిర్ణయించాలి.

- ప్రసాద్, బాసర గ్రామస్థుడు

కానుకలు పక్కదారి పడుతున్నాయి



సరస్వతీ అమ్మవారికి భక్తులు సమర్పించిన కానుకలు దేవస్థానానికి చెందడంలేదు. ప్లేట్ కలెక్షన్, ఇతర రూపాల్లో అవి ప్రతీరోజు వేలల్లో పక్కదారి పడుతున్నాయి. ఆ కానుకలన్నీ దేవస్థానానికి చెందేలా అధికారులు పటిష్ఠ చర్యలు తీసుకోవాలి.

- రమేష్, బాసర గ్రామస్థుడు

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రత పూజలు



భైంసాలో వరలక్ష్మీ వ్రత పూజకు హాజరైన మహిళలు

భైంసా/రూరల్: పట్టణంలోని గుజ్రిగల్లీ శిశుమందిర్‌లో శుక్రవారం వరలక్ష్మీ వ్రత పూజలు ఘనంగా జరిగాయి. శ్రావణ మాసంలో భాగంగా జరిగిన ఈ పూజల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను విశేషంగా అలరించాయి. అలాగే మండలంలోని కామోల్ శ్రీ సరస్వతీ శిశుమందిర్‌లో వరలక్ష్మీ వ్రతపూజలు జరిగాయి.

కుభీర్: శ్రావణ శుక్రవారం సందర్భంగా మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో మహిళలు భక్తిశ్రద్ధలతో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. స్థానిక విఠలేశ్వరాలయంలో శ్రీ సరస్వతీ శిశుమందిర్ మాధ్యమిక పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక వరలక్ష్మీ వ్రతాల్లో మహిళలు పెద్దఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, ప్రధానాచార్యులు ఈర్ల హన్మండ్లు వరలక్ష్మీ వ్రత విశిష్టతను వివరించారు. ఆలయ అధ్యక్షుడు నాగలింగం, నాయకులు బంక బాబు, పుప్పాల పీరాజీ, డా. గణపతి, పోగులబాబు, మహిళలు పాల్గొన్నారు.

కుంకుమార్చన

నిర్మల్ టౌన్/రూరల్: స్థానిక శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర దేవరకోట దేవస్థానంలో శుక్రవారం వరలక్ష్మీ మాత కుంకుమార్చనను చైర్మన్ ఆమెడ కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకుడు కల్యాణ్‌కర్ ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం మహిళలతో వరలక్ష్మీ కుంకుమార్చన కార్యక్రమాన్ని జరిపించారు. ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు కమలేశ్వరి, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి ఆమెడ లావణ్య, పట్టణాధ్యక్షురాలు ఆమెడ అపర్ణ, కార్యదర్శి భార్గవి, మహిళా యూత్ విభాగం సభ్యులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని చిట్యాల్ గ్రామ వేంకటేశ్వరాలయంలో అర్చకుడు రాజీవ్‌శర్మ కుంకుమార్చన నిర్వహించారు. కార్యక్రమానికి అవసరమైన సామాగ్రిని ప్రధాన కార్యదర్శి కనపర్తి విఘ్నేష్ అందజేశారు. కార్యక్రమాల్లో సర్పంచ్ మానస, రాచర్ల చంద్రశేఖర్, బద్రి ప్రవీణ్, వస్త్రాల శివప్రసాద్, సాయరెడ్డి, ఆలయ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

వందశాతం జియో ట్యాగింగ్ కావాలి

● జాయింట్ కలెక్టర్ శివలింగయ్య



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జేసీ శివలింగయ్య

నిర్మల్ టౌన్: గ్రామ పంచాయతీవారీగా ఎంపీడీవోలు గ్రామాల్లో పర్యటించి, సిబ్బందిని సమీక్షించి, అవసరమైన మొక్కల వివరాలను డీఎఫ్‌వో ద్వారా తెలుసుకుని, వందశాతం జియో ట్యాగింగ్ అమలయ్యేలా చూడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సీహెచ్‌శివలింగయ్య ఆదేశించారు. జిల్లాలోని ఎంపీడీవోలు, ఈజీఎస్ ఏపీవోలతో కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అవసరమైన ప్రదేశాలు, ప్రభుత్వ భూములు, చెరువు గట్లపై ఈత, టేకుమొక్కలను విరివిగా నాటాలన్నారు. తెలంగాణకు హరితహారానికి 3,200 హరిత దళాలను ఏర్పాటుచేయడం జరిగిందని, వారి సహకారంతో గ్రామాల్లో మొక్కలు నాటాలన్నారు. రోడ్లపక్కల్లో కూడా విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. ప్రస్తుతం జియో ట్యాగింగ్ ద్వారా 12,920 మొక్కలు 13 మండలాల్లో నాటాలని ఎంపీడీవోలకు సూచించారు. ఫారెస్ట్ ఏరియాలో ఖాళీగానున్న ప్రదేశాల్లో హరితవనాల కోసం ఫారెస్ట్ సెక్షన్ అధికారులు, డీఎఫ్‌వో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌ఆర్‌వో ఖాజా ఇదాయత్ ఆలీ, డీఎఫ్‌వో దామోదర్ రెడ్డి, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

సమగ్ర సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

పట్టాదారు పాస్ పుస్తకం ద్వారా వ్యవసాయ భూములకు సంబంధించిన వెబ్‌ల్యాండ్ డాటా ఎంట్రీ రికార్డు ప్రకారం వీఆర్వోలు, వీఆర్‌ఎలు గ్రామాల్లో ప్రత్యేకంగా పర్యటించి ఖచ్చితమైన సమాచారం పొందుపర్చాలని జాయింట్ కలెక్టర్ సీహెచ్‌శివలింగయ్య అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లాలోని తహసీల్దార్, డీటీలు, వీఆర్వో, వీఆర్‌ఏలతో నిర్వహించిన ఒక రోజు పట్టాదార్ వెబ్‌ల్యాండ్ శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొన్నారు. రైతులకు సంబంధించిన సమాచారం గ్రామ పంచాయతీల వారీగా వీఆర్వోలకు తెలిసివుండాలని, పట్టాదారుకు సంబంధించిన ఆన్‌లైన్ డాటా సక్రమంగా ఉండాలన్నారు. మాన్యువల్‌లోకి సంబంధించిన పహానీలు చాలా మండలాల్లో తప్పులు దొర్లుతున్నాయని, రెవెన్యూ రికార్డుల ప్రకారం తప్పులు గుర్తించి రైతులకు సంబంధించి పట్టాదారు పాస్ పుస్తకంలో పేర్లు నమోదు చేయాలన్నారు. పట్టాదారుకు సంబంధించిన సర్వే సమయంలో వీఆర్వోలు వారి గ్రామంలోని రైతుల సమాచారమే కాకుండా పక్క గ్రామ వీఆర్వోలకు సహకారమందించాలన్నారు. గ్రామాల్లో ఫారెస్టు భూములు, ప్రభుత్వానికి సంబంధించిన ట్యాంకులు, వ్యవసాయ భూములు కాకుండా ఇంకా ఏమైనా మిగిలివుంటే వివరాలు తప్పక సేకరించాలని, వీఆర్వోల పరిధి గ్రామానికి సంబంధించి సమగ్ర సమాచారం వీఆర్‌ఏలకు తెలిసి ఉండాలని, భూములకు సంబంధించి ఏమైనా అనుమానముంటే సర్వే ల్యాండ్ ఏడీకి తెలియజేసి అనుమానం నివృత్తి చేసుకోవాలన్నారు. పట్టాదారుకు సంబంధించిన పూర్తి సమాచారం ఈ నెలాఖరులోగా సేకరించాలన్నారు. ఆర్డీవో ప్రసూనాంబ, శిక్షణ కలెక్టర్ క్రాంతిరెడ్డి, సర్వే ల్యాండ్ ఏడీ దశరథ్, నిర్మల్ తహసీల్దార్ శంకర్, డీటీ రాములు, తహసీల్దార్లు, వీఆర్వోలు, వీఆర్‌ఏలు ఉన్నారు.


కోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

- కోటపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం రికార్డు
- ఏడాదిలో 70 సాధారణ ప్రసవాలతో మంచిర్యాల జిల్లాలో టాప్
- వైద్యసిబ్బందికి ఉన్నతాధికారుల ప్రశంసలు

కోటపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సుఖప్రసవాలకు నిలయంగా మారింది. ఏడాదిలో 75 సాధారణ ప్రసవాలు చేయడం ద్వారా మంచిర్యాల జిల్లాలో రికార్డు నెలకొల్పడంతో 'ఉత్తమ ప్రాంతీయ ఆసుపత్రి'గా గుర్తింపు పొందింది. ◆ కోటపల్లి

సుఖప్రసవాల 'కోట'

గతంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిపించుకునేందుకు గర్భిణులు వెనుకంజ వేసే వారు. కానీ వైద్యసిబ్బందిలో వచ్చిన మార్పు, ఉన్నతాధికారుల పర్యవేక్షణ, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, పెరిగిన మౌలిక వసతులతో క్రమంగా పరిస్థితి మారుతున్నది. ఇందుకు కోటపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రమే నిదర్శనం. ఇక్కడ వైద్యసిబ్బంది అంకితభావం, సమష్టికృషితో ఒక్క ఏడాదిలోనే 75 సాధారణ ప్రసవాలు జరిగాయి. ఫలితంగా మంచిర్యాల జిల్లాలో ఉత్తమ ప్రాంతీయ ఆసుపత్రిగా అవార్డు అందుకున్నది. ఒకప్పుడు ఇక్కడ రోజుకు 4, 5గా ఉన్న ఓపీ(ఔట్ పేషెంట్స్), ప్రస్తుతం 50నుంచి 100కు పెరిగింది. 24గంటల పాటు వైద్య సేవలతో ప్రజలకు కొండంత అండగా నిలుస్తున్నది.


ఒకే రోజు ప్రసవించిన ముగ్గురు బాలింతలతో వైద్యులు

● ఆరోగ్య ప్రథకాలపై విస్తృత ప్రచారం..

ఇక్కడి వైద్యసిబ్బంది మాతాశిశు మరణాలను అరికట్టేందుకు కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలను పకడ్బందీగా అమలుచేయంతో పాటు పీఎంఎస్‌వై, ఐడీసీఎఫ్‌తో పాటు వివిధ రకాల టీకాలపై గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రతి మంగళవారం, ప్రతి నెలా 9వ తేదీన గర్భిణులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నారు. దీంతో మండలంలోని గర్భిణులు కోటపల్లి పీహెచ్‌సీ ముందు క్యూ కడుతున్నారు.

● పెరిగిన ప్రసవాలు..

వైద్యసిబ్బంది అంకితభావానికి ఉన్నతాధికారుల పర్యవేక్షణ తోడుకావడం వల్లే ఆసుపత్రిలో ప్రస వాలు గణనీయంగా పెరిగాయి. ఇక్కడి వైద్యులు సాహిత్య, నిఖిల్‌గౌడ్, ఆయుష్ వైద్యురాలు పద్మజతో పాటు స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఇతర ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా కార్య కర్తలు, ఆరోగ్య పర్యవేక్షణలు, హెల్త్ అసిస్టెంట్లు సమన్వయంతో విధులు నిర్వర్తిస్తున్నారు. ఫలితంగా ఒకే రోజు మూడు ప్రసవాలు జరిగిన సందర్భాలూ ఉన్నాయి. ప్రభుత్వం కూడా కేసీఆర్ కిట్లు, ఆర్థిక సాయంతో ప్రోత్సహించింది. మంచిర్యాల జిల్లాలో 17 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలుండగా, గతేడాది 77 ప్రసవాలతో కోటపల్లి ఆరోగ్య కేంద్రం ప్రథమ స్థానంలో నిలువగా ఇటీవల జరిగిన ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ చేతుల మీదుగా ఇక్కడి వైద్యులు అవార్డు అందుకున్నారు. జూన్ 2 నుంచి ఇప్పటి వరకు గడిచిన రెండు నెలల్లో మరో 15 ప్రసవాలు జరగడం విశేషం.


గర్భిణులకు పరీక్షలు చేస్తున్న వైద్యురాలు

సమష్టికృషి వల్లే..

-సాహిత్య, వైద్యాధికారి



వైద్యసిబ్బంది సమష్టి కృషి వల్లే ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరిగింది. ఒక ప్రణాళిక ప్రకారం ముందుగా గ్రామాల్లో గర్భిణుల వివరాలు సేకరించి, వారి వద్దకు వెళ్లి అవగాహన కల్పించాం. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం చేయించుకుంటే ఎలాంటి ప్రయోజనాలుంటాయో వివరించాం. ప్రసవం అయ్యే వరకు అన్ని పరీక్షలు నిర్వహిస్తూ, మందులు పంపిణీ చేశాం. చిన్నారులకు అందించే టీకాలపైనా వారిలో చైతన్యం కల్పించాం.

మైదానం ఉన్నా.. నిర్వహణ సున్నా!

మందమర్రి పట్టణం నడిబొడ్డున ఉన్న జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల మైదానం, నిర్వహణ లోపంతో అస్తవ్యస్తంగా మారింది. నాలుగెకరాల్లో విస్తరించి ఉన్నా క్రీడాకారులు, విద్యార్థులు వినియోగించుకోలేని దుస్థితి నెలకొన్నది. ఒకప్పుడు ఈ పాఠశాలలో సీటు దొరకడం గగనంగా ఉండేది. ప్రజాప్రతినిధులతో పైరవీ చేయించుకోవాల్సి వస్తున్నది. కాలం గడుస్తున్నకొద్దీ పాఠశాలతో పాటే క్రీడామైదానం తన ప్రాభవాన్ని కోల్పోయింది. ◆ మందమర్రి

● క్రీడలకు పెట్టింది పేరు..

మందమర్రి జిల్లా పరిషత్ పాఠశాలకు విశాలమైన మైదానం ఉండడంతో గతంలో పెద్ద సంఖ్యలో క్రీడాకారులు వెలుగులోకి వచ్చారు. సాయంత్రం పీఈటీ ఆధ్వర్యంలో వివిధ క్రీడల్లో శిక్షణ ఇచ్చేవారు. పట్టణంలోని క్రీడాకారులు సైతం ఉదయం, సాయంత్రం వేళల్లో, సెలవుదినాల్లో ఈ మైదానంలో సాధనచేసేవారు. పట్టణవాసులు వాకింగ్‌కు కూడా ఈ మైదానం పనికివచ్చేది. కానీ ఇప్పుడు పాఠశాలలో పీఈటీ లేడు. ఆటలు లేవు. దీంతో మైదాన నిర్వహణను గాలికివదిలేశారు. దీంతో ఆటస్థలం మొత్తం పిచ్చిమొక్కలతో నిండిపోయింది. విద్యార్థులు ఇటువైపు వెళ్లేందుకే జంకుతున్నారు. రాత్రిపూట ఈ మైదానం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. మందుబాబులు, జులాయిల ఆగడాలకు అడ్డులేకుండా పోయింది. చుట్టుపక్కల వారు బహిర్భూమికి కూడా వినియోగిస్తున్నారు. పాఠశాలకు ఉన్న ప్రహరీ దెబ్బతినగా, అందులోంచి చెత్తాచెదారాన్ని పారబోస్తున్నారు. కనీసం స్వచ్ఛభారత్ సందర్భంగానైనా ఉపాధ్యాయులు మైదానాన్ని బాగుచేసుకునేందుకు చొరవ చూపలేదు. ఇప్పటికైనా విద్యాశాఖాధికారులు స్పందించి, ఈ క్రీడామైదానాన్ని బాగుచేయాల్సిన అవసరం ఉంది.


పాఠశాల మైదానంలో చెత్త చెదారం


పాఠశాలకు వెనుక భాగంలో ఉన్న పిచ్చి మొక్కలు

క్రీడలకు దూరమవుతున్నారు

-రంగు శ్రీనివాస్



పాఠశాల మైదానంలో పిచ్చిమొక్కలు పెరిగాయి. చెత్తాచెదారంతో నిండిపోయింది. విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారు. పట్టణవాసులకు కూడా గతంలో ఈ మైదానం పనికివచ్చేది. పాఠశాల ఉపాధ్యాయులు కూడా ఈ మైదానాన్ని పట్టించుకోకపోవడం దారుణం.

జులాయిలకు అడ్డాగా..

- బండారు రవికుమార్



పాఠశాలకు ఆనుకొని ఉన్న ఈ క్రీడామైదానం తాగుబోతులకు, జులాయిలకు అడ్డాగా మారింది. పిచ్చిమొక్కలతో, చెత్తాచెదారంతో నిండిపోయింది. పట్టణవాసులు వాకింగ్ చేయాలన్నా, క్రీడాకారులు సాధన చేయాలన్నా సాధ్యం కాని పరిస్థితి ఉంది. ఇప్పటికైనా విద్యాధికారులు స్పందించాలె.

చెత్తాచెదారం తొలగించాలి

- టీ శ్రీనివాస్



ఈ పాఠశాల మైదానంపై అధికారులు స్పందించాలి. అందులోని చెత్తా చెదారం, పిచ్చి మొక్కలను తొలగించాలి. విద్యార్థులు క్రీడలు ఆడుకునేందుకు వీలుగా సౌకర్యాలు కల్పించాలి. మైదానంలో మల, మూత్ర విసర్జన వల్ల విద్యార్థులకు వ్యాధులు సోకే ప్రమాదముంది.



పాదాలు జరభద్రం!

దండేపల్లి: ఎండకాలం తర్వాత వచ్చే వర్షాకాలం శరీరానికి, మనసుకు హాయిగొలుపుతుంది. కానీ రోగాలను కూడా తెచ్చిపెడుతుంది. వర్షాకాలంలో చాలా మందిని, ముఖ్యంగా మహిళలను పాదాల ఇన్‌ఫెక్షన్ బాధపెడుంది. బురద నీటిలో నడవడం, వర్షపునీటిలో నానడం వల్ల ఫంగస్ ఇన్‌ఫెక్షన్ సోకుతుంది. తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే పాదాల పగుళ్ల మంట పుట్టించడంతో పాటు చర్మ వ్యాధులు కూడా సోకే ప్రమాదముంది. అందుకే ఈ సీజన్‌లో పాదాల సంరక్షణపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

● ఈ జాగ్రత్తలు పాటించండి..

- వీలైనంత వరకు షూస్ ధరించవద్దు. వర్షంలో తడిసినప్పుడు, నీటిలో నడిచినప్పుడు షూస్ తడిసిన పాదాలకు ఫంగస్ సోకే ప్రమాదముంది.
- వర్షంలో తడిసినా, వర్షపు నీటిలో నడిచినా ఇంటికి రాగానే పాదాలను శుభ్రంగా కడుక్కోవాలి. అనంతరం తడి లేకుండా తుడుచుకోవాలి. ముఖ్యంగా కాలి వేళ్ల మధ్య పదన లేకుండా జాగ్రత్తపడాలి.
- రాత్రి పడుకునే సమయంలో పాదాలకు మాయిశ్చరైజర్ గానీ ఆలీవ్, ఆల్మండ్ ఆయిల్‌గానీ రాసుకోవాలి.
- వారానికోసారి ఇంట్లోనే పెడిక్యూర్ చేసుకోవాలి. ఒక చిన్న టబ్బులో గోరు వెచ్చని నీరు పోసి అందులో నిమ్మరసం, హ్యాండ్‌వాష్ లిక్విడ్ వేసి బాగా కలిపి అందులో పాదాలను ఉంచి శుభ్రపరుచుకోవాలి. అనంతరం పాదాలను తడి లేకుండా తుడుచుకోవాలి.
- డయాబెటిస్‌తో బాధపడుతున్నవారు పాదాల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. ఇన్‌ఫెక్షన్ సోకితే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి.

● వర్షాకాలంలో సంరక్షణ తప్పనిసరి

అరచేతిలో తపాలా సేవలు

రామకృష్ణాపూర్: కేంద్రప్రభుత్వం తపాలా సేవల్ని విస్తృతం చేస్తున్నది. ఇందులో భాగంగా అన్‌లైన్ సేవలకు తెరతీసింది. దీంతో ఖాతాదారులకు సత్వర, నాణ్యమైన సేవలు అందుతున్నాయి. స్మార్ట్‌ఫోన్ ఉంటే చాలు, ఇంట్లోంచే అన్ని కార్యకలాపాలు నిర్వహించుకునే అవకాశం కల్పిస్తున్నది. గ్రామీణ ప్రాంతాల శాఖలను సైతం అనుసంధానించుకుంటూ ముందకుపోతున్నది. ఈక్రమంలో పోస్ట్ ఇన్ఫో యాప్ నూతన వెర్షన్ అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ యాప్ ద్వారా సరికొత్త ఫీచర్లు, వేగవంతమైన సేవలతో ముందుకువెళ్తున్నది.

● యాప్ సేవలు

వివిధ జీవిత బీమా పాలసీలకు సంబంధించిన చెల్లించాల్సిన ప్రీమియం, కాలపరిమితి తదితర అంశాలను తెలుసుకోవచ్చు. ప్రతి నెలా చెల్లించగలిగిన మొత్తం, మన వయస్సు నమోదు చేస్తే సంబంధిత పాలసీని సూచిస్తుంది. ప్రీమియం ఎన్ని సంవత్సరాలు కట్టాలి? కవరేజీ ఎంత? గడువు ముగిసిన తర్వాత ఎంత మొత్తం వస్తుంది? లాంటి వివరాలు కనిపిస్తాయి. తపాలా శాఖ పరిధిలో అమలవుతున్న విభిన్న రకాల పొదుపు ఖాతాల గురించి తెలుసుకోవచ్చు. నెలకు మనం కట్టే సొమ్ము, వచ్చే వడ్డీ ఒక్క క్లిక్‌తో ప్రత్యక్షమవుతాయి. తపాలా కార్యాలయాల్లో అన్‌లైన్ సేవలు అమలు కావడంతో వినియోగదారుల కోసం ఏటీఎం యంత్రాల ఏర్పాటు చేస్తున్నారు. పోస్టాఫీస్ అందజేసే ఏటీఎం కార్డులతో ఏ బ్యాంకుల ఏటీఎం నుంచైనా నగదు తీసుకునే సౌకర్యం కల్పిస్తున్నారు.

● పోస్ట్ ఇన్ఫో యాప్‌తో బహుళ ప్రయోజనాలు

● కొత్త బీమా పథకాలు..

- **అటల్ ఫించన్ యోజనా:** ఈ బీమా పథకం కోసం తపాలా కార్యాలయంలో ఖాతా తెరవాలి. 18 నుంచి 40 ఏళ్ల వయస్సు ఉన్నవారు ఇందులో చేరవచ్చు. ప్రతి నెలా రూ.1000 నుంచి 5వేల దాకా జమచేసుకోవచ్చు.
- **ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనా:** 18 నుంచి 50 ఏళ్ల వయస్సుగల వారు ఈ పథకంలో చేరవచ్చు. ఏడాదికి రూ:330 చెల్లించాలి. ఖాతాదారు ఏ కారణం చేత మరణించినా రూ.2 లక్షల దాకా పరిహారం అందుతుంది.
- **ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజనా:** వయస్సు 18 నుంచి 70 ఏళ్ల వరకు అర్హులు. ప్రీమియం ఏడాదికి రూ.12. ప్రమాదంలో మరణిస్తే రూ.2 లక్షలు, అంగవైకల్యం సంక్రమిస్తే రూ. లక్ష పరిహారం అందుతుంది.







ఏనుగులు చాలా తెలివైనవి. వాటికి జ్ఞాపకశక్తి ఎక్కువ. మనుషుల్లానే వాటికీ భావోద్వేగాలుంటాయి. మనుషులతో చాలా స్నేహంగా ఉంటాయి. కానీ రోజు రోజుకూ వాటి సంఖ్య తగ్గిపోతోంది. దంతాల కోసం, శరీర భాగాల కోసం అమానుషంగా వాటిని కొందరు చంపేస్తున్నారు. అయినా ఆ భారీ జంతువులకు మనుషుల మీద కోపం రాలేదు. ఆకారం భారీగా ఉన్నా అందరితో ప్రేమగా మెదిలే ఏనుగులను కాపాడాలనే ఉద్దేశంతో 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' మొదలైంది.



ఏనుగమ్మ.. ఏనుగు

ఏనుగులు మనుషులతో ఇట్టే కలిసిపోతాయి. భారతీయ సంస్కృతిలోనూ ఏనుగులకు విశిష్ట స్థానం ఉంది. నాలుగు వేల సంవత్సరాల నుంచి మానవులతో మైత్రి కొనసాగిస్తున్న గజరాజులకు.. మానవుల వల్లే ప్రమాదం పొంచి ఉంది. గత పది సంవత్సరాల్లో ఏనుగుల సంఖ్య 62 శాతం తగ్గింది. ప్రతిరోజు దాదాపు 100కు పైగా ఏనుగులు చనిపోతున్నాయి. ఏనుగు మాంసం, శరీర భాగాలు, దంతాల కోసం వేటగాళ్లు వాటిని చంపుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే మరో పదిహేను, ఇరవై సంవత్సరాల్లో ఏనుగులు అంతరించిపోతాయని అంటున్నారు పర్యావరణవేత్తలు. అరణ్యంలో దొరికిన అనాథ ఏనుగుల్ని 'టూరిజమ్ ఇండస్ట్రీ', 'సర్కస్', 'టూరిస్ట్ పార్కు'లకు విక్రయించడంతో పాటు, అడవుల సంఖ్య తగ్గడం వల్ల కూడా వీటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఇది గమనించిన కెనడియన్ ఫిల్మ్‌మేకర్ ప్యాట్రిసియా సిమ్స్, 'థాయ్‌లాండ్ రీ ఇంట్రడక్షన్ ఫౌండేషన్' సాయంతో ఆగస్టు 12న 'ప్రపంచ ఏనుగుల దినోత్సవా'న్ని జరుపుకోవాలని పిలుపునిచ్చాడు. ఏనుగులను కాపాడుకోవటం అందరి బాధ్యతంటూ సిమ్స్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాడు.

రక్షించుకుందాం !



- అరణ్యాల్లో పోలీసుల సంఖ్య పెంచడం వల్ల వేటగాళ్ల నుంచి ఏనుగులను రక్షించుకోవచ్చు.
- గాయపడ్డ ఏనుగులకు ప్రత్యేక చికిత్సలను అందిస్తే, ఎన్నో ఏనుగులను కాపాడుకోవచ్చు.
- అనాథ ఏనుగులను టూరిజం ఇండస్ట్రీకి ఇవ్వకుండా ప్రత్యేక చట్టాలను రూపొందించడం ద్వారా కూడా వీటిని రక్షించుకోవచ్చు.
- ఏనుగుల శరీర భాగాలను స్మగ్లింగ్ చేస్తున్న వారికి కఠిన శిక్షలు విధించడం వల్ల కూడా గజరాజులను కాపాడుకోవచ్చు.




ఎన్నెన్నో ఏనుగులు

ఆసియా ఏనుగులు:

- ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏనుగుల్లో కేవలం పది శాతం మాత్రమే ఆసియా ఏనుగులున్నాయి. జన్యు వ్యత్యాసాల ఆధారంగా ఏనుగులను మూడు ఉపజాతులుగా విభజించారు. ఇవి ఇంచుమించు నాలుగు వేల నుంచి ఐదు వేల వరకు ఉన్నాయి.
- **శ్రీలంక ఏనుగు :** ఆసియా ఏనుగులన్నింటిలోనూ పెద్దది. ఇవి శ్రీలంకలో మాత్రమే ఉన్నాయి.
- **ఇండియన్ ఎలిఫెంట్ :** ఇవి భారత దేశం నుంచి ఇండోనేషియా వరకు విస్తరించి ఉన్నాయి. వీటి సంఖ్య దాదాపు 35 వేల వరకు ఉండొచ్చు.
- **సుమత్రా ఏనుగు :** ఇవి అన్నింటికన్నా చిన్న పరిమాణంలో ఉంటాయి.

ఆఫ్రికా ఏనుగులు :

- ఆఫ్రికా ఖండంలో 37 దేశాల్లో ఇవి విస్తరించి ఉన్నాయి.
- ఇవి ఆసియా ఏనుగులకంటే పెద్దవిగా ఉంటాయి. వీటి చెవులు చాలా విశాలంగా, చెవులు చూడటానికి ఆఫ్రికా ఖండం ఆకారంలో ఉండటం విశేషం.



టంగ్ ట్విస్టర్స్

1. I see a sea down by the seashore.But which sea do you see down by the seashore?
2. There those thousand thinkers were thinking where did those other three thieves go through.
3. Five frantic frogs fled from fifty fierce fishes.

నవ్వుల్ నవ్వుల్

తండ్రి : ఏరా! గౌరీ! ఆవుకి ఆ కళ్లద్దాలు ఎందుకు పెట్టావు రా?

గౌరి : ఈ రోజు పచ్చగడ్డి దొరకలేదు. అందుకే ఆవుకు ఎండుగడ్డి వేసి పచ్చ కళ్లద్దాలు పెట్టాను.

తండ్రి : !!!!!!!!!!!!

సుత్తివేలు : అరేయ్! నువ్వు నిద్రపోయి లేచేసరికి నీకో కోటి రూపాయలు వచ్చాయనుకో! ఏం చేస్తావ్?

మిస్టర్ మేధావి : మళ్లీ పడుకుని ఇంకో కోటి రూపాయలు వస్తాయేమో చూస్తా!


సుత్తివేలు : !!!!!!!!!!!!!!

ఔనా!

- గోల్డెన్ ఈగల్ గంటకు 250 కిలో మీటర్ల వేగాన్ని కూడా అందుకోగలదు.
- ఇది ఆరు వేల అడుగుల ఎత్తు వరకు ఎగరగలదు.



చుక్కలు కలపండి




సూక్తి

మనిషికి వివేకాన్ని సంపాదించి పెట్టేవి అతనికి తగిలే ఎదురుదెబ్బలే.

చెప్పగలరా?

పదిలో ఉన్నాను కానీ గదిలో లేను
గర్వంలో ఉన్నాను కానీ సర్వంలో లేను
వాలులో ఉన్నాను కానీ వారులో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

దారి కనుక్కోండి



పదాలు గుర్తించండి

R	B	Z	B	V	S	W	W	H	K	F	C	T	Q	C
R	S	G	U	O	C	A	W	F	M	O	E	S	F	L
Y	H	M	T	N	K	T	V	X	R	O	B	I	N	K
W	O	Y	T	O	Q	G	R	E	E	N	Y	Q	W	Z
O	W	Z	E	C	T	T	O	X	T	L	A	Z	P	A
T	E	Y	R	L	I	K	R	O	E	V	H	M	W	Y
G	R	Z	F	E	P	D	J	Z	A	T	V	O	Y	K
A	S	D	L	A	Q	A	Y	S	P	P	B	A	G	T
R	I	M	Y	N	G	N	W	E	Y	N	L	J	V	B
D	K	W	K	I	S	D	T	S	I	Q	Y	D	L	L
E	P	A	Z	N	M	E	M	A	Y	F	A	I	W	O
N	G	N	V	G	V	L	R	S	B	I	E	S	H	S
U	L	I	O	Y	K	I	K	J	B	I	Y	T	Y	S
Z	Y	N	R	F	L	O	W	E	R	S	C	K	E	O
Y	Q	K	P	I	C	N	I	C	W	O	B	N	U	M

జంతర్‌మంతర్

1. కచిలు ▶ ....
2. రుపుమ ▶ ....
3. పిపులు ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. STEA ▶ ....
2. RHUS ▶ ....
3. SLEA ▶ ....

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. EAST/SEAT 2. RUSH 3. SALE/ SEAL

1976 మే 25 ఏ వారం అవుతుంది?



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మెంటల్ ఎబిలిటి

1. 200 కిమీ పొడవైన రహదారిపై రెండు కార్లు చెరోవైపు నుంచి ప్రయాణిస్తున్నాయి. మొదటి కారు 40 కిమీ ప్రయాణించిన తరవాత కుడివైపునకు తిరిగి 20 కిమీ ప్రయాణించింది. మరల ఎడమవైపునకు తిరిగి 35 కిమీ ప్రయాణించింది. తదుపరి ఎడమవైపునకు తిరిగి మెయిన్ రోడ్డుకు చేరుకొంది. రెండో కారు చిన్న లోపంతో కేవలం 55 కిమీ మాత్రమే ప్రయాణించింది. అయితే ప్రస్తుతం ఆ రెండు కార్ల మధ్య దూరం ఎంత?
ఎ) 60 కిమీ బి) 80 కిమీ సి) 75 కిమీ డి) 70 కిమీ

2. 6842109357 సంఖ్యలో మొదటి అంకెను రెండో స్థానంలోకి, రెండో అంకెను మొదటి స్థానంలోకి, మూడో అంకెను నాలుగో స్థానంలోకి, నాలుగో అంకెను మూడో స్థానంలోకి ఇలా అన్ని అంకెలు మారగా ఏర్పడిన కొత్త సంఖ్యలో ఎడమ నుంచి ఐదో అంకెకు గల మూడో కుడి అంకె?
ఎ) 9 బి) 5 సి) 3 డి) 4

3. కింది సంఖ్యలను ముందుగా వ్యతిరేక దిశలో రాసి తరవాత ఆ సంఖ్యలను అవరోహణ క్రమంలో రాస్తే మధ్య సంఖ్య మధ్య అంకె?
853, 942, 687, 439, 924, 168, 316
ఎ) 8 బి) 2 సి) 1 డి) 4

4. 80 మంది విద్యార్థులు ఉన్న ఒక వరసలో కిరణ్ ఎడమ నుంచి 32వ స్థానంలోను, తరుణ్ కుడి నుంచి 28వ స్థానంలోను ఉన్నారు. అయితే ప్రస్తుతం వారిద్దరి మధ్య గల విద్యార్థుల సంఖ్య?
ఎ) 20 బి) 40 సి) 28 డి) 26

5. ఒక వరసలో అచ్యుత్ ఎడమ నుంచి పదో స్థానంలోను, కుడి నుంచి ఆరోస్థానంలోను ఉన్నాడు. ఆ వరసలో మొత్తం సభ్యుల సంఖ్య 34 ఉండాలంటే ఎంతమంది వ్యక్తులు అవసరం?
ఎ) 12 బి) 19 సి) 21 డి) 18

6. వివేక్‌కు అతని సోదరి పుట్టిన రోజు ఆగస్టు 20, 25 మధ్య అని గుర్తు. అతని తండ్రికి తమ కుమార్తె పుట్టిన రోజు సెప్టెంబరు 23, 28 మధ్య అని గుర్తు అయితే వివేక్ సోదరి పుట్టిన రోజు ఎప్పుడు?
ఎ) ఆగస్టు 24 బి) సెప్టెంబరు 24
సి) చెప్పలేం డి) ఏదీకాదు

7. పాట్నాకు ఒక రైలు ప్రతి 80 నిలకు ఉంది. విచారణాధికారి తనను కలిసిన ప్రయాణి కుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాతి రైలు గం.10.15నిలకు అని చెప్పాడు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పాడు?
ఎ) గం. 9.10 ని. బి) గం. 10.20 ని.
సి) గం. 9.30 ని. డి) ఏదీకాదు


8. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల సరి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏమీ లేవు

9. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి

8	5	961
7	8	522
9	3	?

ఎ) 843 బి) 441 సి) 924 డి) 462

10. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి



ఎ) 65 బి) 92 సి) 48 డి) 64

11. ఒక అంకె 3 కన్నా పెద్దది 7 కన్నా చిన్నది. అదే అంకె 5 కన్నా పెద్దది, 9 కన్నా చిన్నది. అయితే ఆ అంకె?
ఎ) 8 బి) 4 సి) 6 డి) 9

12. 1976 మే 25 ఏ వారం అవుతుంది?
ఎ) గురువారం బి) మంగళవారం
సి) బుధవారం డి) సోమవారం

13. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల బేసి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 2 5 6 8 5 2 7 3 4 6 8 7 9 2 1 4 8 9 3
ఎ) నాలుగు బి) మూడు సి) రెండు డి) ఏమీలేవు

14. ఇంటర్వ్యూ నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 11.00 కంటే 15 ని.లు ముందుగా వచ్చారు. ఈయన చైర్మన్ కంటే 25ని.లు ముందు వచ్చారు. చైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 20 నిలు ముందు వచ్చారు. అయితే ఇంటర్వ్యూని ఎప్పుడు నిర్వహించాలనుకొన్నారు?
ఎ) గం. 11.00 ని. బి) గం. 11.30 ని.
సి) గం. 11.15 ని. డి) ఏదీకాదు

15. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్యలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Mobile 2. Master 3. Manner
4. Market 5. Minister
ఎ) Master బి) Minister
సి) Market డి) Mobile

16. అపసవ్యదిశ వర్ణమాల ప్రకారం కుడి నుంచి 12వ అక్షరానికి గల ఐదో ఎడమ అక్షరం?
ఎ) P బి) R సి) Q డి) J

17. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను సవ్య దిశలో రాసి రెండో సగం అక్షరాలను అపసవ్య దిశలో రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల ఐదో కుడి అక్షరం?
ఎ) Z బి) Y సి) X డి) W

18. సవ్యదిశ వర్ణమాలలో కుడి ఆరో అక్షరం నుంచి పది అక్షరాలను అపసవ్యదిశలో రాసి మిగిలిన అక్షరాలను యధాతథంగా రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల నాలుగో కుడి అక్షరం?
ఎ) U బి) R సి) T డి) S

19. 1956 ఆగస్టు 2న ఏవారమవుతుంది?
ఎ) శుక్రవారం బి) శనివారం
సి) గురువారం డి) బుధవారం

20. ఈ రోజు ఆగస్టు 19 గురువారం. ఇది లీపు సంవత్సరమయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) ఆదివారం బి) శనివారం
సి) సోమవారం డి) బుధవారం

21. 2001 జనవరి 1 శుక్రవారం అయితే తదుపరి వచ్చే ఏ సంవత్సరంలో జనవరి 1 శుక్రవారమవుతుంది?
ఎ) 2001 బి) 2007 సి) 2008 డి) ఏదీకాదు

22. ఈ రోజు నవంబరు 14 గురువారం. ఇది లీపు సంవత్సరం. అయితే అయిదేళ్ల తరవాత ఇదే తేదీకి ఏ వారమొస్తుంది?
ఎ) బుధవారం బి) మంగళవారం
సి) గురువారం డి) ఏదీకాదు

23. గడియారంలో సమయం గం.1.30ని. అయితే నిముషాల ముల్లు, గంటల ముల్లు మధ్య కోణం?
ఎ) 180° బి) 120° సి) 135° డి) 140°

24. విక్రం 50 మీ ఉత్తరానికి నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 40 మీ నడిచాడు. మరల కుడివైపునకు తిరిగి 35 మీ నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 25 మీ నడిచాడు. చివరగా ఎడమవైపునకు తిరిగి 15 మీ నడిచాడు. అయితే ప్రస్తుతం విక్రం బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ తూర్పు బి) 15 మీ పడమర
సి) 15 మీ ఉత్తరం డి) 15మీ దక్షిణం

25. గడియారంలో సమయం గం.12.00 అయింది. గంటల ముల్లు తూర్పును చూపిస్తోందనుకొంటే గం3.30నిల సమయంలో నిముషాల ముల్లు ఏ దిక్కును సూచిస్తోంది?
ఎ) తూర్పు బి) ఉత్తరం సి) దక్షిణం డి) పడమర

26 - 30

A, B లు భార్యాభర్తలు. X, Y లు సోదరులు. A కుమార్తె K. Y తల్లి B. M తండ్రి Y. Z కుమార్తె M. F భార్య K. T కుమారుడు A. K కుమారుడు N. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి?

26. T కి B ఏమవుతారు?
ఎ) కోడలు బి) అత్తగారు
సి) మామగారు డి) ఏదీకాదు

27. M కి K ఏమవుతారు?
ఎ) మేనల్లుడు బి) మేనత్త
సి) మేనమామ డి) మేనకోడలు

28. Z కి A ఏమవుతారు?
ఎ) అత్తగారు బి) కోడలు
సి) అల్లుడు డి) మామగారు

29. X కి N ఏమవుతారు?
ఎ) మేనకోడలు బి) మేనమామ
సి) మేనల్లుడు డి) మేనత్త

30. B కి F ఏమవుతారు?
ఎ) అల్లుడు బి) కోడలు
సి) మేనల్లుడు డి) మేనకోడలు

31 - 35

1. ఒక కళాశాలలో A, B, C, D, E, F, G, H, I, J అనే పది పరీక్షలను వారం రోజుల్లో నిర్వహించదలిచారు. ఆదివారం సెలవు. ప్రతి రోజు ఒకటి/ రెండు పరీక్షలు జరుగుతాయి.
2. B పరీక్షతోపాటు మరో పరీక్ష ఉంటుంది. కాని గురువారం కాదు.
3. A తో పరీక్షలన్నీ మంగళవారం మొదలౌతాయి
4. చివరి రోజు, శుక్రవారంనాడు ఒక పరీక్ష మాత్రమే ఉంటుంది. శుక్రవారం నాడు J పరీక్ష నిర్వహిస్తారు.
5. H పరీక్ష, D తరవాత ఉంటుంది. D పరీక్ష, F తరవాత ఉంటుంది.
6. చివరి రోజున E పరీక్ష ఉంటుంది. J పరీక్ష తరవాతి రోజు G, సెలవు రోజుకి ముందు రోజు I పరీక్ష ఉంటాయి. ఈ సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. సెలవు రోజుకి ముందు నిర్వహించే పరీక్షలు?
ఎ) D, B బి) G, I సి) H, C డి) ఏదీకాదు

32. H పరీక్ష రోజున ఉన్న మరో పరీక్ష?
ఎ) B బి) F సి) C డి) ఏదీకాదు

33. బుధవారం రోజున ఉన్న పరీక్ష?
ఎ) C, H బి) B, D సి) G, I డి) ఏదీకాదు

34. C పరీక్ష తరవాతి రోజు ఉండే పరీక్ష?
ఎ) E బి) F సి) J డి) ఏదీకాదు

35. మొదటి రోజు జరిగే పరీక్షలు?
ఎ) A, F బి) C, H సి) G, I డి) D, B

36. వినయ్ పడమరకు 80 మీ నడచిన తరవాత ఎడమవైపునకు తిరిగి 30 మీ నడిచాడు. మరల ఎడమకు తిరిగి 20 మీ నడిచాడు. చివరగా ఉత్తరానికి 110 మీ నడిచాడు. అయితే ఇప్పుడు వినయ్ బయలు దేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 100 మీ నైరుతి బి) 100 మీ వాయవ్యం
సి) 100 మీ ఈశాన్యం డి) 100 మీ ఆగ్నేయం

37 - 38

కింది పదాలకు అర్థవంతమైన రీతిలో సరైన క్రమాన్ని meaningful sequence of order తెలపండి

37. 1. Walls 2. Windows 3. Foundation
4. Roof 5. Room 6. Floor
ఎ) 3, 2, 5, 4, 1, 6 బి) 3, 1, 2, 4, 6, 5
సి) 3, 1, 2, 6, 4, 5 డి) 3, 1, 2, 4, 5, 6

38. 1. Rain 2. Rainbow 3. Child
4. Sun 5. Happy
ఎ) 1, 4, 2, 3, 5 బి) 1, 2, 3, 4, 5
సి) 1, 2, 4, 5, 3 డి) 1, 3, 4, 2, 3

సమాధానాలు

			19) సి	26) ఎ	33) బి
1) డి	7) ఎ	13) ఎ	20) ఎ	27) బి	34) సి
2) ఎ	8) సి	14) బి	21) బి	28) డి	35) ఎ
3) సి	9) బి	15) ఎ	22) ఎ	29) సి	36) బి
4) ఎ	10) ఎ	16) సి	23) సి	30) ఎ	37) బి
5) బి	11) సి	17) బి	24) ఎ	31) బి	38) ఎ
6) సి	12) బి	18) డి	25) డి	32) సి	

ఉద్యోగాలు

టీఎస్‌సీఏబీ

తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ (టీఎస్‌సీఏబీ)- ఆర్‌బీఐ/ నాబార్డ్ సహకారంతో కింది ఐదు డీసీసీబీ బ్యాంకుల్లో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
డీసీసీబీ బ్యాంకులు: హైదరాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
వయసు: 55 ఏళ్ల మించరాదు
అర్హత: పీజీ/ సీఏ/ డిగ్రీ + సీఏఐఐబీ/ డీబీఎఫ్/ డిప్లొమా(కో ఆపరేటివ్ బిజినెస్ మేనేజ్‌మెంట్)/ పీజీడీసీఆర్‌ఎస్ పూర్తిచేసి ఉండాలి. బ్యాంకింగ్ రంగంలో కనీసం ఎనిమిదేళ్ల మిడిల్/ సీనియర్ మేనేజ్‌మెంట్ కేడర్‌లో పనిచేసి ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తుఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు డౌన్‌లోడింగ్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Managing Director, TSCAB, Head Office, Troop Bazar, Hyderabad- 500001
వెబ్‌సైట్: www.tscab.org

స్కాలర్‌షిప్

టైమ్-క్యాట్ మాక్ టెస్ట్

మేనేజ్‌మెంట్ ఎంట్రెన్స్ టెస్ట్‌లకు శిక్షణ ఇచ్చే ప్రముఖ సంస్థ 'టైమ్' క్యాట్ ఔత్సాహికుల కోసం దేశ వ్యాప్తంగా ఆగస్టు 13న ఆల్ ఇండియా ఫ్రీ మాక్ టెస్ట్‌ను నిర్వహించనుంది. ఇన్విజిలేట్, నాన్ ఇన్విజిలేట్ పద్ధతుల్లో ఈ మాక్ టెస్ట్ ఉంటుంది. ఈ టెస్ట్‌లో చక్కని ప్రతిభ చూపిన వారికి 2017/18 క్యాట్ క్లాస్ రూమ్ ప్రోగ్రామ్, టెస్ట్ సిరీస్‌లపై ఫీజులో రాయితీ ఇస్తారు. అయితే ఈ అవకాశం ఇన్విజిలేట్ మోడ్‌ను ఎంపిక చేసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుంది. రియల్ టైమ్ ఎగ్జామ్ ఎక్స్‌పీరియెన్స్ కల్పించేలా ఈ మాక్ టెస్ట్‌ను రూపొందించినట్లు టైమ్ క్యాట్ కోర్స్ డైరెక్టర్ రామనాథ్ కనకదండి తెలిపారు.
రిజిస్ట్రేషన్ లింక్:
http://www.time4education.com/local/articlecms/page.php?id=1030
వెబ్‌సైట్: www.time4education.com

మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

మానవ శరీరం

1. మానవ శరీరంలోని అతిపెద్ద గ్రంథి ఏది?
ఎ) అవటు గ్రంథి బి) క్లోమ గ్రంథి
సి) కాలేయం డి) పీయూష గ్రంథి

2. మానవ దేహంలోని అతి పెద్ద అవయవం ఏది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) అవటు గ్రంథి డి) గుండె

3. మానవ శరీరంలోని అంతర్గత అవయవాల్లో పెద్దది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) గుండె డి) పీయూష గ్రంథి

4. మానవ దేహంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) మూత్రపిండాలు బి) ప్లీహం
సి) క్లోమం డి) కాలేయం

5. మానవ శరీరంలో పొడవైన ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్

6. మానవ శరీరంలోని చిన్న ఎముక ఏది?
ఎ) స్టపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్

7. వయోజన మానవునిలో ఉండే మొత్తం ఎముకలెన్ని?
ఎ) 180 బి) 306 సి) 156 డి) 206

8. మానవునిలో ఉండే పక్కటెముకల సంఖ్య?
ఎ) 33 బి) 26 సి) 12 జతలు డి) 14

9. వయోజన మానవుని వెన్నుముకలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 33 బి) 26 సి) 22 డి) 14

10. మానవుని కపాలంలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 22 బి) 14 సి) 8 డి) 18

11. మానవుని పుర్రెలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 14 బి) 8 సి) 22 డి) 26

12. మానవుని ముఖ భాగంలో ఉండే ఎముకలు ఎన్ని?
ఎ) 14 బి) 22 సి) 8 డి) 30

13. మానవ శరీరంలోని థర్మోస్టాట్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైమస్ బి) కాలేయం
సి) హైపోథాలమస్ డి) ప్లీహం

14. మానవ శరీరంలో రక్తనిధి అని దేన్ని పిలుస్తారు?
ఎ) కాలేయం బి) ప్లీహం సి) గుండె డి) ఎముక

15. ఎర్రరక్త కణాల శ్మశానవాటిక అని దేన్ని అంటారు?
ఎ) ఎముక బి) గుండె సి) కాలేయం డి) ప్లీహం

16. మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?
ఎ) మస్థిష్కం బి) అనుమస్థిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్

17. జ్ఞాపకశక్తిని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) మస్థిష్కం బి) అనుమస్థిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్

18. కోపాన్ని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) ద్వారగోర్థం బి) హైపోథాలమస్
సి) అనుమస్థిష్కం డి) మస్థిష్కం

19. మెదడులోని ఏ భాగాన్ని అనుమస్థిష్కం అని అంటారు?
ఎ) ముందు భాగం బి) మధ్య భాగం
సి) వెనుక భాగం డి) హైపోథాలమస్

19. పోరాట, పలాయన హార్మోన్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైరాక్సిన్ బి) ఎపినెఫ్రిన్
సి) పారాథైరాక్సిన్ డి) ఇన్సులిన్

21. మాస్టర్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) పీయూష గ్రంథి బి) అవటు గ్రంథి
సి) క్లోమ గ్రంథి డి) అధివృక్క గ్రంథి

పోటీ పరీక్షల ప్రత్యేకం - బయాలజీ

22. ఆడమ్స్ ఆపిల్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) అవటు గ్రంథి(థైరాయిడ్) బి) పీయూష గ్రంథి
సి) అధివృక్క గ్రంథి డి) క్లోమం

23. కింది వాటిలో మిశ్రమ గ్రంథి ఏది?
ఎ) క్లోమం బి) కాలేయం సి) థైమస్ డి) పైవన్నీ

24. మూత్రపిండాలపై ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) క్లోమం
సి) అధివృక్క గ్రంథి డి) అవటు గ్రంథి

25. ఇన్సులిన్ హార్మోన్‌ను స్రవించే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) ప్లీహం డి) పీయూష గ్రంథి

26. మరుగుజ్జుల్లో తక్కువగా ఉండే హార్మోన్ ఏది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) పెరుగుదల హార్మోన్ డి) పైవన్నీ

27. 'క్రెటినిజం' వ్యాధి ఉన్న పిల్లల్లో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) థైరాక్సిన్ బి) ఇన్సులిన్
సి) వాసోప్రెసిన్ డి) ఎపినెఫ్రిన్

28. ప్రసవ సమయంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ ఏది?
ఎ) ఆక్సిటోసిన్ బి) ప్రొజెస్టిరాన్
సి) ప్రోలాక్టిన్ డి) ఈస్ట్రోజన్

29. రక్తంలో ఉండే పాస్ఫేట్ల స్థాయిని నియంత్రించే గ్రంథి?
ఎ) అవటు గ్రంథి బి) పార్శ్వ అవటు గ్రంథి
సి) పీయూష గ్రంథి డి) క్లోమ గ్రంథి

30. ఉరఃకుహరంలో ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) పీయూష గ్రంథి
సి) అవటు గ్రంథి డి) ఏదీకాదు

31. పేస్ మేకర్ ఏ అవయవానికి సంబంధించింది?
ఎ) గుండె బి) మూత్రపిండం
సి) కాలేయం డి) మెదడు

32. లింఫోసైట్ కణాలను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) థైమస్ డి) జఠర గ్రంథి

33. లాలాజల గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) టైలిన్

34. జఠర గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) అమైలేజ్

35. ఎంజైములు, హార్మోన్‌లను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) పీయూష గ్రంథి బి) కాలేయం
సి) క్లోమం డి) జఠర గ్రంథి

36. క్లోమ గ్రంథి స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) లైపేజ్ సి) అమైలేజ్ డి) పైవన్నీ

37. డయాబెటిస్ ఇన్ సిపిడస్ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) వాసోప్రెసిన్ డి) గ్లూకగాన్

38. టిటనీ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ లోపిస్తుంది?
ఎ) పారాథైరాక్సిన్ బి) థైరాక్సిన్
సి) ప్రోలాక్టిన్ డి) ఇన్సులిన్

39. మెదడులోని ఏ భాగాన్ని చిన్న మెదడు అని అంటారు?
ఎ) మస్థిష్కం
బి) అనుమస్థిష్కం
సి) హైపోథాలమస్
డి) ద్వారగోర్థం



40. వ్యాధికారక బ్యాక్టీరియాను చంపే రక్తకణాలు?
ఎ) రక్త ఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) తెల్లరక్త కణాలు డి) పైవన్నీ

41. వయోజన మానవుని శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 18 సి) 72 డి) 10

42. మెదడు : మెనింజెస్ :: ఊపిరితిత్తులు : ....
ఎ) వాయుగోణులు బి) క్షయ
సి) ప్లూరా డి) వృక్కాలు

43. హిమోసైటోమీటర్‌ను దేని కోసం ఉపయోగిస్తారు?
ఎ) రక్త పీడనం కొలిచేందుకు
బి) రక్తకణాలను లెక్కించేందుకు
సి) రక్తాన్ని శుద్ధి చేయడం కోసం
డి) గుండె పనితీరు తెలుసుకోవడం కోసం

44. ఎర్రరక్త కణం సగటు జీవితకాలం ఎన్ని రోజులు?
ఎ) 180 బి) 90 సి) 120 డి) 13


45. మానవునిలో ఉండే జ్ఞానదంతాలు ఎన్ని?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6

46. కింది ఏ జంతువులో రథనికలు క్షీణించి ఉంటాయి?
ఎ) పులి బి) గేదె సి) కుక్క డి) ఏదీకాదు

47. మానవ శరీరంలోని అతిచిన్న కణం?
ఎ) అండం బి) నాడీకణం
సి) ఎర్రరక్తకణం డి) శుక్రకణం

48. ఏ అవయవం పనిచేయనప్పుడు డయాలసిస్ చేస్తారు?
ఎ) గుండె బి) ఊపిరితిత్తులు
సి) మూత్రపిండాలు డి) కాలేయం

49. పైత్య రసాన్ని స్రవించే గ్రంథి ఏది?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) థైమస్ డి) ప్లీహం



50. కింది వాటిలో జ్ఞానేంద్రియం కానిది?
ఎ) చర్మం బి) కన్ను సి) నాలుక డి) ఉండుకం

51. ఫారన్ హీట్ డిగ్రీల్లో మానవుని సాధారణ ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 37 బి) 72 సి) 98.4 డి) 104

52. ఎలర్జీ ఉన్న వ్యక్తి రక్తంలో ఏ కణాలు పెరుగుతాయి?
ఎ) రక్తఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) ఇసినోఫిల్స్ డి) లింఫోసైట్లు

53. ఆరోగ్యవంతుడైన మానవుని నాడీ పీడనం ఎంత?
ఎ) 72 బి) 120 సి) 40 డి) 18

54. బ్లడ్ బ్యాంకుల్లో రక్తాన్ని నిల్వ చేసేందుకు రక్తంలో కలిపే పదార్థం?
ఎ) సోడియం క్లోరైడ్ బి) సోడియం సిట్రేట్
సి) అమ్మోనియం క్లోరైడ్ డి) పైవన్నీ

55. మానవ గర్భావధి కాలం?
ఎ) 360 రోజులు బి) 270 రోజులు
సి) 180 రోజులు డి) 240 రోజులు

సమాధానాలు

1) సి	9) బి	17) ఎ	27) ఎ	37) సి	47) డి
2) బి	10) సి	18) ఎ	28) ఎ	38) ఎ	48) సి
3) ఎ	11) సి	19) సి	29) బి	39) బి	49) ఎ
4) డి	12) ఎ	20) బి	30) ఎ	40) సి	50)డి
5) బి	13) సి	21) ఎ	31) ఎ	41) బి	51) సి
6) ఎ	14) బి	22) ఎ	32) సి	42) సి	52) సి
7) డి	15) డి	23) ఎ	33) డి	43) బి	53) సి
8) సి	16) డి	24) సి	34) బి	44) సి	54) బి
		25) ఎ	35) సి	45) ఎ	55) బి
		26) సి	36) డి	46) బి	

ఉద్యోగాలు

పిజెటిఎస్ఎయు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎస్సీ& ఎస్టీ బ్యాక్‌లాగ్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 18
విభాగాలవారీ ఖాళీలు: అగ్రికల్చర్ 10, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ 5, హోం సైన్స్ 3
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

ఐటిబిపి

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపి)- సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21 (మహిళలకు 3, పురుషులకు 18)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.iitbpolice.nic.in
www.itbpolice.nic.in

విఎస్ఎస్‌సి

ఇస్రో ఆధ్వర్యంలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ (విఎస్ఎస్‌సి)- **టెక్నీషియన్ అప్రెంటిస్**ల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 158
విభాగాలవారీ ఖాళీలు: ఆటోమొబైల్ 8, కెమికల్ 25, సివిల్ 8, కంప్యూటర్ సైన్స్ 15, ఎలక్ట్రికల్ 10, ఎలక్ట్రానిక్స్ 40, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ 6, మెకానికల్ 46
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. అయితే 2015 ఏప్రిల్ తరవాత డిప్లొమా పూర్తిచేసినవారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. శాండ్‌విచ్ డిప్లొమాస్/ ప్రైవేట్ డిప్లొమాస్/ షార్ట్ టర్మ్ కోర్సులు/ సర్టిఫికెట్ కోర్సులను పరిగణనలోకి తీసుకోరు.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 30 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నెలకు రూ.3542
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **ఇంటర్వ్యూ:** ఆగస్టు 19
వేదిక: Govt.polytechnic College, kalamassery, Ernakulam District, Kerala
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా www.mhrdnats.gov.in/ www.sdcentre.org వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి.
వెబ్‌సైట్: http://www.vssc.gov.in/VSSC V4/images/

కొచ్చిన్ షిప్‌యార్డ్

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ఖాళీలు: 72
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 12, మెకానికల్ 27, ఎలక్ట్రానిక్స్ 6, సివిల్ 12, కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి 8, సేఫ్టీ 3, మెరైన్ 2, నేవల్ ఆర్కిటెక్చర్ & షిప్ బిల్డింగ్ 2
అర్హత: సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.8,000
టెక్నీషియన్ అప్రెంటిస్ ఖాళీలు: 100
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 22, మెకానికల్ 28, ఎలక్ట్రానిక్స్ 8, ఇన్‌స్ట్రుమెంటేషన్ 7, సివిల్ 9, కంప్యూటర్ 6, కమర్షియల్ ప్రాక్టీస్ 20
అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.7,000
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.cochinshipyard.com/ career/ Notification

HIT.. SUPERHIT.. నేడే చూడండి



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00

శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15

స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15

కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15

సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

యాదగిరి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.00,9.00

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15

ASIAN MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40

ASIAN CINEMAS అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30

ASIAN RADHIKA MOVIEPLEX కాప్రా 10.40,1.25,4.30,10.30

ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00

ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00, 12.00,5.00,5.15,7.45,10.30,10.45

PVR CINEMAS INORBIT MALL 10.20,11.25,1.30,4.40,7.50,11.00

PVR CINEMAS RK COMPLEX ఎ/సి - 10.00,4.10,7.40,11.10

PVR CINEMAS CENTRAL MALL 10.10,1.20,4.20,7.50,11.00

PVR CINEMAS FROUM MALL 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00

INOX GVK One Mall 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40

INOX 10.00,1.00,4.05,7.10,10.15

BIG Cinemas AMEERPET 10.00,1.00,4.10,7.15,10.25

BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.00,1.00,7.10,10.20

Cinépolis KUKATPALLY 10.00,1.05,4.10,5.00,7.15,10.20

Cinépolis CCPL - MALKAJGIRI 10.00,1.05,4.10,7.15,8.00,10.20

Cinépolis ATTAPUR 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00

TIVOLI SECUNDERABAD ఎ/సి - 10.40,1.50,4.40,10.50

Cine Planet కోంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30

MIRAJ CINEMAS 10.50,1.50,8.00,11.00

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00

BVK MULTIPLEX L.B.NAGAR 10.45,1.45,4.45,10.30

ASIAN CINEMAS - హన్మకొండ 10.30,4.25,10.15

GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30

- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25

SVC CINEMAS ప్రతిమా - కరీంనగర్ 1.50,4.40

BLOCKBUSTER నేడే చూడండి



PRASADS 10.15,1.15,4.15,7.15,10.15

PVR INORBIT MALL 10.05,12.50,4.00,7.10,10.20

PVR RK COMPLEX బంజారాహిల్స్ - 1.20,1.05,7.45

PVR CENTRAL MALL ఎ/సి - 10.00,4.10,7.20,10.30

PVR FROUM MALL 10.00,11.15,1.10,4.20,7.30,10.40

INOX GVK One Mall 10.10,1.10,4.10,7.10,10.15

INOX M.P. Mall ఎ/సి - 10.10,4.05,10.00

Big Cinemas AMEERPET 10.50,1.30,7.50,10.50

Big Cinemas SHAMEERPET ఎ/సి - 10.10,4.20,7.20

Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి 11.00,1.30,7.55

Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35

Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40

ASIAN SPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.30,1.20,4.30,7.30

ASIAN CINEMAS ATTAPUR 10.45,1.40,4.25,7.25,10.40

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA 10.50,1.35,7.30,10.40

ASIAN CINE SQUARE UPPAL 10.25,1.35,4.25,7.25,7.35,10.20

Cine Planet 10.30,1.20,4.15,7.30,10.20

MIRAJ CINEMAS - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40

ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15

BVK MULTIPLEX L.B.NAGAR 11.00,1.30,4.30,7.00,10.00

ASIAN CINEMAS 10.40,1.30,7.20,10.35

GEETHA ASIAN 10.30,1.40,4.30,7.30

SVC CINEMAS - కరీంనగర్ 11.00,7.45,10.40

S2 CINEMAS WARANGAL - వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM,2.00PM

SVC CINEMAS సంగీత - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.15,6.30,9.15

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

లక్ష్మీకళ - మూసాపేట 11.30,6.20,9.30

సినీటౌన్ - మియాపూర్ 11.00,2.30,6.00,9.30

శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15

షా ఎ/సి - చింతల్ 11.30,2.15,6.30,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

లక్ష్మీకళ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సెలెక్ట్ - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

రామకృష్ణ - అబిడ్స్ 11.30,2.30,6.00,9.00

SV సినీప్లెక్స్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00

మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00

స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30

జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - ఆలియాబాద్ 11.15,2.15,6.15,9.15

మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన 4వ వారం



సుదర్శన్

35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC Cinemas మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 2.15,6.15

SVC Cinemas ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.15,2.00,4.45,8.00,10.45

PVR Inorbit Mall ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.20,7.25

PVR RK Complex ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.05,4.15

PVR Central Mall ఎ/సి - పంజాగుట్ట 10.30,1.15,7.35

PVR Froum Mall - కూకట్‌పల్లి 10.00,4.10,7.15,10.20

BIG Cinemas Ameerpet బిగ్‌సినీమాస్ - అమీర్‌పేట్ 1.20,4.30

BIG Cinemas Shameerpet బిగ్‌సినీమాస్ - శామీర్‌పేట్ 10.30PM

Cinépolis Kukatpally మంజీరామాల్ - కూకట్‌పల్లి1.00,8.00

Cinépolis CCPL - Malkajgiri సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 4.30,11.00

Cinépolis Attapur మంత్రామాల్ - అత్తాపూర్ 6.50PM

TIVOLI Secunderabad టివోలి ఎ/సి -11.00,4.50,7.50

Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.40,7.40

Miraj Cinemas మీరాజ్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 1.40,4.10

Asian Cine Square Uppal - ఉప్పల్ 10.40,1.45,4.45,7.40

T2 ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 11.15,2.15,9.15

INOX GVK One Mall జివికె - బంజారహిల్స్ 2.00,7.30

INOX M.P. Mall Kachiguda ఎంపి మాల్ - కాచిగూడ 1.00,7.00

Asian GPR Multiplex Kukatpally జిపిఆర్ - కూకట్‌పల్లి 1.30,10.30

Asian Cinemas Attapur - అత్తాపూర్ 10.50,4.40,10.25

Asian Radhika Movieplex రాధికా ఎ/సి - కాప్రా 1.45,7.40

Asian Shiva Ganga ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00

BVK Multiplex L.B.Nagar బివికె ఎ/సి - ఎల్‌బినగర్ 1.45,7.45

Cinetown Miyapur ఎ/సి - మియాపూర్ 2.45,9.30

Asian Cinemas ఎ/సి - హన్మకొండ - 1.45,4.30

Geetha Asian నిజామాబాద్ - 4.40,10.30

S2 Cinemas Warangal ఎస్2 సినిమాస్ - 12.30,4.15,7.15

విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15

శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

నర్తకి మూవీమ్యాక్స్ 70 ఎంఎం ఎ/సి - అల్వాల్

11.30,2.30,6.30,9.30

SVC Cinemas ప్రతిమ ఎ/సి - కరీంనగర్

SVC Cinemas దేవి 70 ఎ/సి - జనగాం

SVC Cinemas రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్

రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మీ - మహబూబాబాద్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్

ఖమ్మం

వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు

కరీంనగర్

తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్లా
సంగీత ఎ/సి - పెద్దపల్లి
లక్ష్మీ 70 ఎ/సి - కోరుట్ల
మురళీ డీలక్స్ - జమ్మికుంట

నిజామాబాద్

విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మీ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ

తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి

మెదక్

సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి

సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మీ ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

ఆదిలాబాద్ నుంచి రైళ్ల రాకపోకలు..



ఆదిలాబాద్‌కు రానున్న రైళ్లు..

- కృష్ణాఎక్స్‌ప్రెస్ తిరుపతి-ఆదిలాబాద్ ప్రతిరోజూ ఉదయం 6.15గంటలకు
- పూర్ణ-పాట్నా ప్రతీ శుక్రవారం రాత్రి 10.35 గంటలకు
- ముంబాయి-నాగ్‌పూర్ ప్రతి రోజూ ఉదయం 9.55 గంటలకు
- పర్లివైజ్యనాథ్-ఆదిలాబాద్ ప్రతి రోజూ మధ్యాహ్నం 12.45గంటలకు
- నాందేడ్-ఆదిలాబాద్ రాత్రి 10 గంటలకు
- పాట్నా-పూర్ణ ప్రతీ మంగళవారం రాత్రి 2.20గంటలకు
- కోల్హాపూర్-నాగ్‌పూర్ ప్రతీ శనివారం వేకువజామున 2గంటలకు
- నాగ్‌పూర్-కోల్హాపూర్ ప్రతీ మంగళవారం రాత్రి 11గంటలకు

ఆదిలాబాద్ నుంచి వెళ్లనున్న రైళ్లు..

- కృష్ణాఎక్స్‌ప్రెస్ ఆదిలాబాద్-తిరుపతి ప్రతిరోజూ రాత్రి 8.45గంటలకు
- నాగ్‌పూర్-ముంబాయి మధ్యాహ్నం 1.20 గంటలకు
- ఆదిలాబాద్-పర్లి వైజ్యనాథ్ ప్రతి రోజూ ఉదయం 4 గంటలకు
- ఆదిలాబాద్-పూర్ణ ప్రతి రోజూ మధ్యాహ్నం 3.15 గంటలకు

ఆదిలాబాద్ మున్సిపల్ అధికారులు

మున్సిపల్ కమిషనర్ మంగతాయారు	9849905885
మున్సిపల్ రెవెన్యూ అధికారి	8978778133
మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్	9849907852
మున్సిపల్ ఏఈ	9849907606
మున్సిపల్ ఈఈ	9849906718
మున్సిపల్ టీపీవో	7036661075

ఆలయాలకు 'శ్రావణ' శోభ

నస్పూర్‌లోని గణపతి ఆలయంలో క్యూలో ఉన్న భక్తులు



శ్రావణమాసం పురస్కరించుకొని ఆలయాల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ప్రత్యేక పూజలు, వ్రతాలు చేస్తున్న భక్తులతో దైవక్షేత్రాలు కిటకిటలాడుతున్నాయి. శ్రావణ శుక్రవారం సందర్భంగా పలు ఆలయాలో భక్తులు సత్యనారాయణ వ్రతాలు ఎక్కువగా నిర్వహించుకున్నారు.

● **ప్రత్యేక పూజలు, సత్యనారాయణ వ్రతాలతో దైవక్షేత్రాల్లో సందడి**

● సత్యనారాయణస్వామి వ్రతాలు

దండేపల్లి: మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం గూడెం శ్రీసత్యనారాయణస్వామి దేవాలయంలో శుక్రవారం వందలాది మంది భక్తులు శ్రావణ మాస ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రావణ మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టే భక్తులు గూడెం సమీపంలోని గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీసత్యనారాయణ స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వందలాది మంది భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతాలను గావించారు.



చంద్రవెల్లి గ్రామంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

● బెల్లంపల్లి మండలంలో..

బెల్లంపల్లి టౌన్: బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామంలో మార్పు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది గ్రామంలోని సోమేశ్వర ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతం కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల్లో భక్తిని పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.



గూడెం శ్రీసత్యనారాయణ స్వామి దేవాలయంలో వ్రతాలు చేస్తున్న భక్తులు

● విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

మందమర్రి రూరల్ : మందమర్రి పట్టణంలోని స్టేషన్ రోడ్ రెండవ జోన్‌లోని వీర బ్రహ్మేంద్రస్వామి ఆయలంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో హోమం నిర్వహించారు. అనంతరం మహిళలతో కుంకుమ పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం నూతనంగా ప్రతిష్టించే విగ్రహాలతో ఊరేగింపు నిర్వహించారు. మహిళల కోలాటాల ప్ర ఆడుతూ, మంగళ వాయిద్యాలతో ఊరేగింపు సాగింది. కందుకూరి రామ బ్రంహాంచారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయల ప్రధాన అర్చకులు భీ రామాచారి, ఆలయ పూజారి కుసుమ కుమారచారీ, నర్సింహచారి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



కోలాటం ఆడుతున్న మహిళలు

లక్ష్మీగణపతి హోమం

నస్పూర్: శ్రావణ మాస సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని నస్పూర్ మండలంలోని హౌసింగ్ బోర్డుకాలనీలోని లక్ష్మీగణపతి దేవాలయంలో శుక్రవారం 21 కలశ స్థాపన, గణపతి, లక్ష్మీగణపతి హోమం ఘనంగా జరిగింది. తెల్లవారుజామున 4.30 గంటలకు షోడశ ద్రవ్యాభిషేకం, ఉదయం 8 గంటలకు లక్ష్మి గణపతి హోమం, సంకష్టహర చతుర్థి వ్రత ఉద్యాపన హోమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 108 కిలోల నెయ్యితో స్వామి వారికి నెయ్యాభిషేకంగా జరిగింది. స్వామిని దర్శించుటకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. దర్శనం కోసం వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ రఘుపతి, ప్రధాన పూజారి వంశీకృష్ణ శర్మలు తెలిపారు



గణపతి హోమంలో పాల్గొన్న భక్తులు

ఉధృతంగా 'ప్రాణహిత' ప్రవాహం

కోటపల్లి : మహారాష్ట్రలోని ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రాణహిత నది ఉధృతంగా ప్రవహిస్తోంది. వర్షాలతో చిన్న చితక వాగులు, ఒర్రెలు పొంగి వాటి వరద ప్రాణహిత నదిలో కలువగా శుక్రవారం సాయంత్రం వరకు నదీ ప్రవాహం ఒక్కసారిగా పెరిగింది. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలానికి ఆనుకొని నది ప్రవహిస్తుండడంతో మండలంలోని సరిహద్దు గ్రామాల నుంచి మహారాష్ట్రకు రాకపోకలను నిలిపి వేశారు. నదీ ప్రవాహం ఇంకా పెరిగితే ఒడ్ల పాలెం సరిహద్దులోని పత్తి చేలల్లోని నీరు వచ్చే అవకాశాలు ఉన్నాయని రైతులు తెలిపారు. మరోవైపు ప్రాణహిత నది ప్రవాహం బబ్బెర వద్ద గోదావరి నదిలో కలస్తుండడంతో బ్యాక్ వాటర్ స్థానిక వాగుల్లోకి నీరు వస్తోంది. దీంతో సరిహద్దు గ్రామాల ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.



వర్షాలు కురవాలని వరుణయాగం



వరుణ యాగం నిర్వహిస్తున్న గ్రామస్థులు

కౌటాల : వర్షాలు కురవాలని కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలోని కంకాలమ్మ ఆలయంలో శుక్రవారం వరుణ యాగాన్ని నిర్వహించారు. కౌటాల సర్పంచ్ బండి రమా రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన వేద పండితుడు భవానీ స్వామి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వర్షాలు లేక పోవడంతో పంటలు ఎండిపోతున్నాయని, సమృద్ధిగా వర్షాలు కురిసి అన్నదాతను ఆదుకోవాలని వారు వేడుకొన్నారు. ఈ యాగంలో సర్పంచ్ రమారాజేందర్‌గౌడ్‌తో పాటు మాజీ ఎమ్మెల్యే కావేటి సమ్మయ్యతో పాటు ఆలయ కమిటీ చైర్మన్ సుల్వ కళ్యాణి కనకయ్య, ఉప్పుల సత్యనారాయణ, అల్లాడి రాములు దంపతులతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఓపెన్‌కాస్ట్ సర్వేను అడ్డుకున్న ఇందారం గ్రామస్థులు

జైపూర్ : ఓపెన్‌కాస్ట్ సర్వేను ఇందారం గ్రామస్థులు జేఏసీ నాయకులతో కలిసి అడ్డుకున్నారు. ఓపన్‌కాస్ట్ గని ప్రతిపాదిత ప్రాంతంలో గల విద్యుత్ లైన్‌లో మార్పులు చే ర్పులు చేయదలిచిన సింగరేణి యాజమాన్యం సదరు భూముల్లో సర్వే పనులకు సిద్ధపడటంతో గ్రామస్థులు అ డ్డుకున్నారు. ఇందారం ఓపన్‌కాస్ట్ గని ఏర్పాటును ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోవడం కుదురదని వ్యతిరేక కమిటి సభ్యులు పేర్కొంటున్నారు. ప్రాణాలు అడ్డుపెట్టయినా ఓసీ ని అడ్డుకుంటామని జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఫయాజ్ పేర్కొన్నారు. ఇందారం ఓసీకి వ్యతిరేకంగా జేఏసీ పూర్తి స్థాయిలో మద్దతు ఇస్తుండగా విద్యావంతుల వేధిక, తెలంగాణ రైతు జేఏసీ కలిసి పోరాడటానికి ముం దుకొస్తున్నాయని పేర్కొన్నారు. ఇటీవల మండలానికి వచ్చి న జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్ ఓసీ వ్యతిరేకంగా పోరాటం చేయనున్నట్లు ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. సింగరేణి సర్వే అధికారులను అడ్డుకున్నవారి లో ఓసీ వ్యతిరేక కమిటి నాయకులు పెద్దపల్లి రమేశ్, తొగరి శ్రీనివాస్, ఎండీ జైనోద్దీన్‌తో పాటు గ్రామస్థులు ఉన్నారు.